APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 52 | జూలై 14 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## పోలవరం పనులు వేగవంతం చేయాలి.. అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

ఏలూరు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టు పనులపై దృష్టి సారించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సీఎం సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ 89 శాతం మేర సివిల్ పనుల్లో పురోగతి ఉందని అధికారులు తెలిపారు. ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ గ్యాప్2, గ్యాప్1 పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కుడి, ఎడమ కాలువల కనెక్టివిటీ టన్నెల్ పనులు ఈ నెలాఖరుకు పూర్తి అవుతాయని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు డ్యామ్‌కు చేరుకునే వివిధ రోడ్లు, కుడి, ఎడమ గట్లకు సంబధించిన పనులు, గండి పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పునరావాసం, పరిహారం అందించే విషయంలో నిర్వాసితులకు ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం మార్గనిర్దేశం చేశారు.

## పోర్నోగ్రఫీ నియంత్రణపై ఆ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

ఢిల్లీ : దేశవ్యాప్తంగా పోర్నోగ్రఫీ నియంత్రణకు ప్రత్యేక జాతీయ విధానం రూపొందించాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. మైనర్లను అశ్లీల కంటెంట్ ప్రభావం నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక జాతీయ పాలసీని తీసుకురావాలని పిటిషనర్ చేసిన విజ్ఞప్తిని అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ కేసు విచారణ సందర్భంగా అశ్లీల కంటెంట్ నియంత్రణ, దానికి సంబంధించిన విధానాల రూపకల్పన వంటి అంశాలు కోర్టుల పరిధిలోకి రావని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తరహా నిర్ణయాలు తీసుకోవడం పూర్తిగా ప్రభుత్వం, పార్లమెంట్, చట్టసభల అధికార పరిధిలోని అంశమని ధర్మాసనం పేర్కొంది. ప్రజాప్రయోజన అంశాలపై కోర్టులు అవసరమైన సందర్భాల్లో జోక్యం చేసుకోగలిగినప్పటికీ, కొత్త విధానాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం న్యాయవ్యవస్థ బాధ్యత కాదని అభిప్రాయపడింది. విధాన నిర్ణయాల విషయంలో కార్యనిర్వాహక, శాసన వ్యవస్థల అధికారాలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

# మార్చిలోనే ముహూర్తం! పోలవరంపై బిగ్ అప్డేట్




ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమాచారం వెల్లడించారు. ప్రస్తుతం 89 శాతం మేర పనులు జరిగాయని, గోదావరి పుష్కరాలు కంటే ముందుగానే నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా ప్రాజెక్టు పూర్తవుతుందని, ఆ తర్వాత జాతికి అంకితం చేస్తామని సీఎం పేర్కొన్నారు. గోదావరి జిల్లాల పర్యటన సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజి వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ పునరుద్ధరణ, పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమైన సమాచారాన్ని సీఎం పంచుకున్నారు. రాందేవ్ బాబా నిప్పు రాజేశాడు కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలవరం పనులు 89 శాతం పూర్తయ్యాయని సీఎం చంద్రబాబు వివరించారు. రెండేళ్లలోనే పనులు పరుగులు పెట్టించామని వ్యాఖ్యానించారు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే చేసి చేతులెత్తేసిందని విమర్శించారు. 2019లో టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి చేసేవారమని సీఎం వ్యాఖ్యానించారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసి వచ్చే మార్చిలో ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఇక ధవళేశ్వరం పర్యటన తర్వాత సీఎం పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు. ముందుగా హెలికాప్టర్ నుంచి గోదావరి ప్రవాహం, ఎగువ దిగువ కాపర్ డ్యాం పనులను చూశారు. అనంతరం ప్రాజెక్టులోని ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం గ్యాప్ 1, గ్యాప్ 2 నిర్మాణాలను విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేసేలా సిబ్బంది పనిచేయాలని పిలుపునిచ్చారు. కాగా, కూటమి ప్రధాన ఎన్నికల హామీ అయిన పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాలు కంటే ముందుగానే పూర్తి చేస్తామనే పట్టుదల ప్రభుత్వంలో కనిపిస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. గత రెండేళ్లలో సుమారు 24 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులను చేపడుతున్న ప్రభుత్వం పోలవరం పూర్తికి అధిక ప్రాధాన్యమిస్తోందని చెబుతున్నారు. ప్రస్తుతం స్పిల్ వేతోపాటు ఈసీఎఫ్ఆర్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు పూర్తయ్యాయని చెబుతున్నారు. ఇంకా జల విద్యుత్ కేంద్రం నిర్మాణాలు మాత్రమే పెండింగులో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం పూర్తయిన పనులతో కాలువలకు నీరు విడుదల చేసే అవకాశాలు ఉన్నా ప్రాజెక్టును పూర్తిస్థాయిలో సిద్ధం చేశాకే ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోందని చెబుతున్నారు. దీంతో వచ్చే ఖరీఫ్ నాటికి పోలవరం అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానిస్తున్నారు.

# సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిచ్చుకలంకలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో అఖండ గోదావరి ప్రాజెక్టును తీసుకొస్తామన్నారు. గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. గోదావరి డెల్టాకు కీలకమైన ధవళేశ్వరం బ్యారేజ్ గేట్లను ఆధునీకరిస్తున్నాం. రూ.152 కోట్లతో 117 కొత్త గేట్లను బిగిస్తున్నాం.. ధవళేశ్వరం బ్యారేజీని సంరక్షిస్తామని తెలియజేశారు. దేశానికే అన్నపూర్ణ అనే పేరు గోదావరి డెల్టాకు దక్కిందంటే. దానికి కారణం కాటన్ మహాశయుడేనని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాటన్ బ్రిటిషర్ అయినా ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు ఊరూరా విగ్రహాలు పెట్టి ఆయనపై ఉన్న భక్తిని చాటుకున్నారు. కాటన్ నిర్మించిన బ్యారేజీ తర్వాత మరో బ్యారేజీ నిర్మాణం చేయాల్సి వచ్చిందని అన్నారు. గోదావరిపై కొత్త బ్యారేజీని ప్రారంభించింది ఎన్టీఆర్. గోదావరిపై కొత్త బ్యారేజ్ నిర్మాణంతో మరో పంటకు నీరు అందించే పరిస్థితి వచ్చింది. కొత్త బ్యారేజీ నిర్మాణం తర్వాత 2.9 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే వీలు కలిగింది. 32.2 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా కొత్త బ్యారేజీ నిర్మాణం చేపట్టారు. ఈస్టన్, సెంట్రల్, వెస్టన్ డెల్టాలకు మొత్తంగా 10.13 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా కొత్త బ్యారేజీ నిర్మాణంతో వెసులుబాటు కలిగింది. కొత్త బ్యారేజీ నిర్మాణం జరిగిన 50 ఏళ్లు కావడంతో గేట్లు, మోటార్లు, ఎలక్ట్రికల్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. 2014-19 మధ్య కాలంలో రూ.32 కోట్లతో కొత్త 64 గేట్లను అమర్చాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం గేట్లను మార్చడమే కాదు.. కనీసం గ్రీజు పెట్టలేదు... గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదు. ఇప్పుడు మిగిలిన పాత గేట్ల స్థానంలో కొత్తగేట్లను తొమ్మిది నెలల్లో అమర్చేలా చర్యలు తీసుకుంటున్నాం. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే గోదావరి జిల్లాలకు నీటి ఎద్దడే ఉండదు.. శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లను కృష్ణా డెల్టాకు.. రాయలసీమ వరకు నీళ్లిచ్చాం. పట్టిసీమ వల్ల రాయలసీమ దశదిశ మారింది... మైక్రో ఇరిగేషన్ మరింత అభివృద్ధి జరిగింది. ఉద్యాన పంటల అభివృద్ధి చెందాయి.. లింగాల మండలం అత్యధిక తలసరి ఆదాయం సాధిస్తోంది. పరిశ్రమలకు నీళ్లు ఇవ్వగలుగుతున్నాం... సీమకు కియా ఫ్యాక్టరీ వచ్చింది. ఒకప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరికి మద్దతు ధర రావడం లేదని రైతులు క్రాప్ హాలిడే ప్రకటించిన పరిస్థితి... నాడు రైతుల కోసం పాదయాత్ర చేశాను. ఇప్పుడు ధాన్యానికి మద్దతు ధర ఇస్తున్నాం... 24 గంటల్లో డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మోడీ తరువాతనే బాబు కూడా...లిస్ట్ పెరుగుతోంది !




కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలకు రెండేళ్ళ పాలన పూర్తి అయిపోయింది. దీంతో ఒక విధంగా చెప్పాలీ అంటే ఒక కీలక దశకు ప్రభుత్వాలు చేరుకున్నాయి. మరో రెండేళ్ళు మాత్రమే సమయం ఉంది. ఆ చివరి ఏడాది ఎన్నికలకు వదిలేస్తే ఏమి చేసినా ఏమి చెప్పినా ఈ కీలక సమయమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అతి ముఖ్యంగా మారుతోంది. దాంతో ఏపీలో కేంద్రంలో కూడా ప్రభుత్వాల పనితీరు గీటు రాయిగా మారనుంది. గతం ఎలా ఉన్నా ఇపుడు విపక్షాలు కూడా జోరు పెంచడంతో ధీటుగా ప్రభుత్వం నుంచి వాయిస్ ఉండాలి. అదే సమయంలో తమ శాఖలలో పనితీరు కూడా జోరు పెంచాలి. ప్రజలకు ఫలితాలు అందాల్సిన సందర్భం ఇది. దాంతో కేంద్రంలో మంత్రి వర్గ పునర్ వ్యవస్థీకరణకు కేంద్ర పెద్దలు రంగం సిద్ధం చేస్తున్నారు అని అంటున్నారు. గత కొంత కాలంగా దీని మీద చర్చ అయితే సాగుతోంది. అలాగే ఏపీ విషయంలో కూడా మంత్రివర్గంలో మార్పులు చేర్పులు ఉంటాయని ప్రచారం ఉంది. ఇక ఎక్కడ ముందు ఎక్కడ తరువాత అంటే మోడీయే ముందు అని అంటున్నారు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వంలో మార్పులు చేర్పులు ఏపీకి సంబంధించి దక్కే అవకాశాలు సామాజిక రాజకీయ ప్రాంతీయ సమీకరణలు ఇవన్నీ చూసుకుని బీఅరీజు వేసుకోవడానికి ఉపయోగపడుతుందని అంటున్నారు. కేంద్ర మంత్రి వర్గ విస్తరణలో ఈసారి ఏపీ నుంచి ఒకటి రెండు అదనపు బెర్తులకు చాన్స్ ఉంటుందని అంటున్నారు. అలాగే ప్రమోషన్స్ ఉంటాయని శాఖల మార్పుతో ఏపీకి మేలు జరుగుతుందని భావిస్తున్నారు. ఏపీలో చూస్తే ఉత్తరాంధ్రా కోస్తా రాయలసీమ వంటి మూడు రీజియన్లు ఉన్నాయి. వీటిలో కేంద్ర మంత్రి వర్గంలో ఎవరికి అవకాశం దక్కింది అన్నది చూసుకుని మరీ ఏపీలో మంత్రి వర్గ విస్తరణ ఉండొచ్చు అని అంటున్నారు. ఈసారి సీమకు ప్రయారిటీ : మరో వైపు చూస్తే రాయలసీమకు ఈసారి ప్రాధాన్యత కేంద్ర మంత్రి వర్గంలో ఉండొచ్చు అని అంటున్నారు. యూపీయే ప్రభుత్వం హయాంలో సీమ నుంచి కేంద్ర మంత్రులు ఉండేవారు. టీడీపీ కూటమి వచ్చాక 2024లో కేంద్ర మంత్రి పదవులలో ఉత్తరాంధ్రా గోదావరి కోస్తా వారికే చాన్స్ లభించింది. రాయలసీమకు మాత్రం అవకాశం ఇవ్వలేదు. అలాగే మహిళా కోటా కూడా భర్తీ కాలేదు. దాంతో పాటు ఒకటి రెండు బలమైన సామాజిక వర్గాలకు కూడా చోటు దక్కలేదని అంటున్నారు. ఈసారి ఆ లోటు భర్తీ అవుతుందని చెబుతున్నారు. అయితే కేంద్ర మంత్రివర్గ విస్తరణ సెప్టెంబర్ లో ఉంటుందని చెబుతున్నారు. అంటే మరో రెండు నెలల పాటు వాయిదా పడింది అని అంటున్నారు. ఈ క్రమంలో ఏపీలో మంత్రివర్గంలో మార్పు చేర్పులు అక్టోబర్ లో జరగవచ్చు అని అంటున్నారు. ముందు అనుకున్న దాని ప్రకారం చూస్తే జూలైలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటే ఏపీలో ఆగస్టులో ఉంటుందని భావించారు. కానీ ఇపుడు వాయిదా పడినట్లే అని ప్రచారం సాగుతోంది. అయితే ఈ వాయిదా వల్ల ఆశావహులు అక్కడా ఇక్కడా కూడా బాగానే పెరుగుతారని అంటున్నారు. ఏపీలో కూటమికి 164 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దాంతో పాటుగా ఎంపీలు 21 మంది ఉన్నారు. ఇలా చాలా ఎక్కువ మంది గెలవడం అందులో అత్యధికులు కేబినెట్ బెర్తుల మీద ఆశలు పెట్టుకోవడంతో ఈసారి మార్పులు చేర్పులు ఎక్కడ ఎవరు చేసినా కత్తి మీద సాముగానే ఉంటుందని అంటున్నారు. చూడాలి మరి అమాత్య కిరీటం అందుకునే అదృష్టవంతులు ఎవరో.

## సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు పోస్టింగులు చేస్తే కఠిన చర్యలు: హోం మంత్రి అనిత




అనకాపల్లి : సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లుగా పోస్టింగ్స్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అనకాపల్లి జిల్లాలో సైబర్, సోషల్ మీడియా కేసులు పెరిగాయని పేర్కొన్నారు. ఈరోజు (సోమవారం) అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులను హోం మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు ప్రతివారం నిర్వహిస్తున్న పీజేఆర్ఎస్ మంచి ఫలితాలను ఇస్తోందని హోం మంత్రి అనిత తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. జిల్లాలో ఈ ఏడాది క్రైమ్ రేట్ 15 శాతం తగ్గిందని వెల్లడించారు. జిల్లాలో మహిళలపై చేసే దాడుల్లో క్రైమ్ రేటు 7 శాతం తగ్గిందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలను నివారించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## ఇరాన్ సైనిక దళం ఐఆర్‌జీసీతో దేశభద్రతకు ముప్పు: యూకే

ఇరాన్‌లో అత్యంత శక్తిమంతమైన సైనిక దళం ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్‌తో (ఐఆర్‌జీసీ) తమ దేశ భద్రతకు ముప్పు ఉందని యూకే ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు హోం శాఖ సెక్రటరీ షబానా మహమూద్ కీలక ప్రకటన చేశారు. దేశ భద్రతకు ముప్పుగా మారిన సంస్థగా ఐఆర్‌జీసీని ప్రకటించనున్నట్టు హోం శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. జాతీయ భద్రతా చట్టం ప్రకారం ఐఆర్‌జీసీని నిషేధించనున్నట్టు పేర్కొంది. ఐఆర్‌జీసీతో పాటు ఇస్లామిక్ మూమెంట్ ఆఫ్ కంపానియన్ ఆఫ్ రైట్స్ సంస్థతో (ఐసీఎమ్ఆర్) దేశభద్రతకు ముప్పు ఉందని ప్రభుత్వం పేర్కొంది. యూదులు టార్గెట్‌గా జరిగిన పలు దాడుల్లో ఐఎమ్‌సీఆర్ ప్రమేయం ఉన్నట్టు వెలుగులోకి రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇక రష్యా మిలిటరీకి చెందిన నిఘా విభాగం జీఆర్‌యూను కూడా దేశానికి ముప్పుగా యూకే పేర్కొంది. త్వరలో ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది.

# జమ్మూకశ్మీర్ సీఎంపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామంటూ నోటీసులు

రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిస్తూ జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు భారతీయ జనతా పార్టీ లీగల్ నోటీసు పంపింది. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఒమర్ అబ్దుల్లా కొద్ది రోజుల క్రితం చేసిన ఆరోపణలే ఈ వివాదానికి కారణం కొద్ది రోజుల క్రితం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, 'మా పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలను బీజేపీ ప్రతినిధులు ప్రలోభపెట్టారు. రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నగదు, మంత్రి పదవులు ఇస్తామని ఆశచూపారు. అలాగే తమ పార్టీలో జాయిన్ అయితే జమ్మూ కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని చెప్పారు' అని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు 'ఆపరేషన్ లోటస్' తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు ఒమర్ అబ్దుల్లా ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు తమపై చేసిన ఆరోపణలకు వెంటనే ఆధారాలు చూపాలని, లేకపోతే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత బీజేపీ తరపున ఒమర్ అబ్దుల్లాకు అధికారిక లీగల్ నోటీసు పంపారు. ఆరోపణలను నిరూపించలేకపోతే లేదా బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.100 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేస్తామని నోటీసులో పేర్కొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి

## గాంధీనగర్ పార్కులో సీనియర్ సిటిజన్లతో కమిషనర్ ముఖాముఖి
## వాకర్స్ సమస్యలపై తక్షణ చర్యలు



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఈ దిశగా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నగరంలోని గాంధీనగర్ పార్కును కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వాకర్స్, సీనియర్ సిటిజన్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్కులో మొక్కలు ఏపుగా పెరగడం వల్ల దోమల సమస్య తీవ్రంగా ఉందని వాకర్స్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులను ఆదేశించి మొక్కలను తొలగించేలా చర్యలు చేపట్టారు.?అనంతరం పార్కులోని సీనియర్ సిటిజన్లను ఉద్దేశించి కమిషనర్ మాట్లాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లలోనే వేయాలన్నారు. ముఖ్యంగా నీటి సీసాలు, ప్లాస్టిక్ కవర్లను నిర్లక్ష్యంగా పారేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. పరిశుభ్రమైన, ప్లాస్టిక్ రహిత నగర నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ పర్యటనలో టిడిపి 41వ ఇంచార్జ్ జొన్నాడ వెంకటరమణ, కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృద్వి చరణ్, డిప్యూటీ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, ఎలక్ట్రికల్ ఈఈ అర్జున్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సత్తిబాబు, ఉద్యానవన శాఖ ఏడీ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పదవులకి రాజీనామా చెయ్యాల్సిందే వెంకయ్య నాయుడు



గోకవరం జూలై 13 జి ఎస్ బి వార్త : ప్రస్తుత రాజకీయాల్లో రాద్ధాంతం తప్ప సిద్ధాంతం లేదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. 'పొలిటీషియన్లు నైతిక విలువలు పాటించాలి. పదవులకు రాజీనామా చేశాకే పార్టీలు మారాలి. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో కొందరు బూతులు మాట్లాడుతున్నారు. వారికి పోలింగ్ బూత్లోనే ప్రజలు బుద్ధి చెబుతారు' అని విశాఖలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు.

# ఇర్రిపాక శివకేశవుల ఆలయానికి పోటెత్తిన భక్తజనం

## వందేళ్ళకొక్కసారి వచ్చే మాస శివరాత్రి సోమావతి అమావాస్య సందర్భంగా విశేష పూజలు



జగ్గంపేట, జులై 13, జి స్ బి వార్త : వందేళ్లకు ఒకసారి వచ్చే సోమావతి అమావాస్య, మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం ఒకే రోజు రావడంతో జగ్గంపేట మండలం ఇర్రిపాక తిరుమల తిరుపతి దేవస్థానములు శివకేశవుల ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఏలేరు నది ఒడ్డున ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు ఏలేరు నదిలో పుణ్యస్నానాలు చేసి స్వామివార్లను దర్శించుకున్నారు. కోటి లింగేశ్వర స్వామికి అర్చన, అభిషేకాలు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. మల్లికార్జున స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ రోజు మహా శైవాక్షయోగం ఏర్పడిందని, ఈ రోజు చేసే శివారాధనకు విశేష ఫలితాలు ఉంటాయని పురోహితులు చెప్పారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ధర్మకర్త, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, తీర్థప్రసాదాల పంపిణీ, క్యూ లైన్ల ఏర్పాట్లు చేసింది.

# సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ. 1,00,116/- విరాళం

అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై -13. ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సోమవారం విశాఖపట్నం వాస్తవ్యులు తాయి సాయిప్రసాద్ రూ. 1,00,116/- విరాళమును దేవస్థానం ఏఈవో పాలంకి జగ్గారావు కు అందజేసారు. ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ఆగష్టు 31వ తేదీన అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఏఈఓ జగ్గారావు అభినందించి సత్యదేవుని ఫొటో, ప్రసాదం అందజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ

## సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్.



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మొత్తం 41 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిలో భూ తగాదాలు 16, కుటుంబ కలహాలు 07 మరియు ఇతర విభాగాలకు చెందినవి 18గా గుర్తించబడ్డాయి.

ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపాలని, వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి నిబద్ధతతో పని చేస్తున్నారని తెలిపారు.

# సేవతోనే జీవితం సార్ధకం :చేయూత రవికుమార్



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ స్థానిక గాంధీనగర్, గాంధీ పార్క్ కళావేదిక వద్ద సిటిజన్ వాకర్స్ హెల్త్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బి ప్రవీణ్ కుమార్ , కార్యదర్శి వనుం ఉపేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఆనందలహరి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేయూత చారిటబుల్ సొసైటి ఫౌండర్, ప్రెసిడెంట్ డా. ఎం రవికుమార్, విశిష్ట అతిథిగా హోప్ ఫర్ చేంజ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, వ్యవస్థాపకులు లక్ష్మీ నాగేంద్ర, గౌరవ అతిథిగా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సౌత్ మల్టిపుల్ వైస్ చైర్మన్ వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేయూత రవి మాట్లాడుతూ ప్రతి మనిషికి కావాల్సింది మానసిక ప్రశాంతత అని ప్రతి ఆదివారం ఈ గాంధీ నగర్ పార్కులో ఇంత చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహవంతమైన పాటలు పాడుతూ ఇక్కడికి వచ్చే ప్రేక్షకులకు వినోదాన్ని పంచె విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు అలాగే తాము చేసే సేవా కార్యక్రమాలు వలన వారు ఎంతో ఆనందాన్ని పొందుతున్నామని గత పది సంవత్సరాలుగా చేయూత సంస్థ ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని దీనికి కారణం తన సన్నిహితులు, తోటి ఉద్యోగులు అభిమానులు అని అన్నారు ఈ సంస్థ మీద ఉన్న నమ్మకంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. నాగేంద్ర మాట్లాడుతూ జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను నేరుగా చూసి పదిమందికి సహాయ పడాలని ఉద్దేశంతో ఈ హోప్ ఫర్ చేంజ్ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తనవంతుగా కొంతమంది పిల్లలని చేరదీసి ఇక్కడ ఆశ్రయం కల్పిస్తున్నామని అలాగే ఎన్నో రకాల సేవ కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నానని అన్నారు. వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు ఆనందలహరి టీం ఇద్దరు సేవ మూర్తులకు సత్కారం చేయడంచాలా ఆనందకరమైన విషయం అని ప్రతి వారం ఇక్కడ చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని దానికి నిదర్శనం ఇక్కడ ప్రతి వారం పెరుగుతున్న జనాభా అని అన్నారు. కోనసీమ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఢిల్లీ నారాయణ మాట్లాడుతూ ఈ వేదిక మీద సేవ చేయడమే కాకుండా సేవ చేసేవారిని కూడా గుర్తించి ఇంత చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆనందలహరి టీమ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు మిలిటరీ వెంకటేశ్వరరావు, ఎఫ్సిఐ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్ద వికాస్,కలిదిండి శ్రీనివాస్,బాలా త్రిపుర సుందరి,ప్రమీల, దీపిక, చంద్రిక, గోపాలకృష్ణ,అప్పారావు,మూర్తి, ప్రియ, దేవంత్, లావణ్య, ఆకుల శ్రీనివాస్, మోహన్, సాగర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణహాని ఉందంటూ కలెక్టర్, ఎస్పీలను ఆశ్రయించిన బాధితుడు

## గొబ్బల్ల వీర వెంకట సత్యనారాయణ



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : ఏలేశ్వరం మున్సిపాలిటీకి చెందిన పైలా సుభాష్ చంద్రబోస్ వల్ల తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందంటూ ఏలేశ్వరానికి చెందిన గొబ్బల్ల వీర వెంకట సత్యనారాయణ (వీరబాబు) సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆశ్రయించారు. తనకు, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరుతూ ఆయన అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాధితుడు వీరబాబు మీడియాతో మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. పైలా సుభాష్ చంద్రబోస్ తనపై వ్యక్తిగత కక్ష పెంచుకుని, తన కుటుంబాన్ని తీవ్రంగా వేధిస్తున్నాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. కూటమి ప్రభుత్వంలో తాను తన కాలనీ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుండగా, సుభాష్ చంద్రబోస్ తన అనుచరులతో కలిసి తనపై దాడికి పాల్పడ్డాడని ఆరోపించాడు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు: గత 40 ఏళ్లుగా తమ కుటుంబం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతోందని.. కానీ, సుభాష్ చంద్రబోస్ తాను కూటమి పార్టీలో ఉన్నానంటూ మాయమాటలు చెబుతున్నాడని విమర్శించాడు. 2004లో కాంగ్రెస్‌లో, 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీలో పనిచేసిన సుభాష్ చంద్రబోస్.. కూటమి అధికారంలోకి రాగానే దొడ్డిదారిన బీజేపీ కండువా కప్పుకుని కూటమి నేతగా చలామణి అవుతున్నాడని ఆరోపించాడు.?కూటమి విజయం కోసం కష్టపడిన తమలాంటి వారిపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నాడని, తనకున్న పరిచయాలతో అమాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నాడని వీరబాబు తెలిపాడు. తాను సాధారణ సెల్‌ఫోన్ మెకానిక్‌గా పనిచేసుకుంటుంటే.. తనపై అక్రమ సంపాదన అంటూ దుష్ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డాడు.?ఆస్తులపై విచారణకు డిమాండ్: రాజకీయాల్లోకి రాకముందు పైలా బోసు కుటుంబ పరిస్థితి ఏంటి? ఈరోజు వారి కుటుంబ ఆస్తులు ఏమిటి? అనేది ఏలేశ్వరం పట్టణ ప్రజలందరికీ తెలుసని ఆయన పేర్కొన్నాడు.?రాజకీయ పలుకుబడితో వేధింపులకు గురిచేస్తున్న ఇలాంటి వ్యక్తులపై ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితుడు వీరబాబు మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

# బూతు రాజకీయాలు మాని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టండి

## జగ్గారపు మల్లిఖార్జున డిమాండ్




కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై రాజకీయ పార్టీలు పరస్పర విమర్శలు, బూతుల దాడులు చేసుకోవడం మానేసి, రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది జగ్గారపు మల్లిఖార్జున పిలుపునిచ్చారు. కాకినాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పలు రాజకీయ, అభివృద్ధి అంశాలపై మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌పై ఆధారపడి ఉన్నప్పటికీ, దేశంలో రాష్ట్రానికి తగిన ప్రాధాన్యం దక్కడం లేదని మల్లిఖార్జున అభిప్రాయపడ్డారు. టిడిపి, జనసేన కలిసి కేంద్రానికి 18 లోక్‌సభ స్థానాల మద్దతు ఇచ్చినప్పటికీ, కేంద్రం నుండి నిధులు తీసుకురావడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే 9వ స్థానంలో ఉండి వెనుకబడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం నుండి ఎన్ని నిధులు వచ్చాయి, వాటిలో ఎంత మేర ఖర్చు చేశారనే దానిపై ప్రజలకు తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.?కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఉపయోగిస్తున్న బూతు భాషను మార్చుకోవాలని ఆయన సూచించారు. వ్యక్తిగత విమర్శలకు బదులుగా కేంద్రం నుంచి రాష్ట్రానికి మరిన్ని నిధులు తీసుకురావడంపై దృష్టి పెట్టాలని కోరారు. అలాగే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మల్లిఖార్జున... ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు కేవలం జనసేనకే పరిమితం కాదని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు ఆ హక్కు ఉందని స్పష్టం చేశారు. సుగాలి ప్రీతి కేసును రాజకీయ ప్రయోజనాల కోసం జనసేన ఉపయోగించుకుందని ఆయన ఆరోపించారు. కూటమి కోసం పనిచేసిన వారిని విస్మరిస్తున్నారు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గట్టిగా పోరాడిన జడ శ్రావణ్ కుమార్‌ను ప్రస్తుత ప్రభుత్వం విస్మరిస్తోందని మల్లిఖార్జున పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ జె.బి.పి (జైభీమ్ రావ్ భారత్ పార్టీ) కూడా ఎంతో కృషి చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వైద్య రంగంలో మార్పులు రావాలి రాష్ట్రంలోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం ఉన్న 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను అభివృద్ధి చేసి, వాటిని ప్రపంచ స్థాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ విభేదాలను, వ్యక్తిగత దూషణలను పక్కనబెట్టి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అన్ని పార్టీల ప్రధాన లక్ష్యంగా ఉండాలని, అందరం కలిసి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలని జగ్గారపు మల్లిఖార్జున పిలుపునిచ్చారు

# కరప లో డీఈఈసెట్లో రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థినులకు నగదు, ఘన సత్కారం



కరప, జూలై 13(జిఎస్ బి వార్త) : కరప ఎస్ఎన్ఎస్ఎం జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికల జూనియర్ కళాశాల), కరప విద్యార్థినులు ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (డిఈసెట్ ) ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించడం సాధ్యమని విద్యార్థులు నిరూపించారు.ఈ సందర్భంగా విద్యార్థిని త్రిపురశెట్టి కనకమహాలక్ష్మి రాష్ట్రంలో 109వ ర్యాంకు, పిల్లి వీర స్వాతి 200వ ర్యాంకు, చింతా యశస్విని 305వ ర్యాంకు సాధించి విశేష ప్రతిభ సాధించారు.వీరికి నగదు రూ.1116 మరియు ప్రత్యేక బహుమతులు జ్ఞాపికలను అందజేశారు.సోమవారం పాఠశాల పూర్వ విద్యార్థిల సంఘం, కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, పూర్వ విద్యార్థి శ్రీనక్కా సూర్యచంద్రరావు, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవు వెంకటేశ్వరరావు, మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు కోన వెంకటలక్ష్మి విద్యార్థినులను ఘనంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ప్రిన్సిపాల్ ఎస్ రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు సాధించిన విజయాలు పాఠశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నక్కా బుజ్జి, ఎల్.ఎస్. నారాయణ, జి. రాధాకృష్ణ, గోపి శ్రీనివాస్, ఎస్.వి.ఆర్. చందశేఖర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

# ఉద్యోగుల హక్కుల సాధనకు ఉద్యమించాలి



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ జేఏసీ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ సంఘాలు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధి జైల్ల శెట్టి దామోదరరావు మాట్లాడుతూఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.?ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శ్రీ బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో కలెక్టరేట్ పరిసరాలు మిన్నంటాయి.నూతన పీఆర్సీ కమీషనర్ ని వెంటనే నియమించాలని, తక్షణమే మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపు: డీఏ , పీఆర్సీ, ఎస్.ఎల్ తదితర పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. అలాగే ఉద్యోగికి రావలసిన అన్ని రకాల బకాయిల వివరాలను పే స్లిప్‌లో చూపించాలి. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. సరెండర్ లీవ్ బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించాలి.రిటైర్డ్ ఉద్యోగులకు గత ప్రభుత్వం తగ్గించిన 'అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్'ను తక్షణమే పునరుద్ధరించాలి.?మహిళా ఉద్యోగుల చైల్డ్ కేర్ లీవ్: కేంద్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు కల్పించిన విధంగానే, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు కూడా 2 సంవత్సరాల చైల్డ్ కేర్ లీవ్ సదుపాయాన్ని అమలు చేయాలి.నిర్లక్ష్యానికి గురైన ఉద్యోగుల హెల్త్ కార్డులను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలి. పొదుపు చర్యలలో భాగంగా ఉద్యోగులందరికీ వారానికి 5 రోజుల పనిదినాలను అమలు చేయాలి.?మన హక్కులను సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలని ఏపీ జేఏసీ అమరావతి, కాకినాడ జిల్లా ఉద్యమ కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది.

# సమాచార హక్కు చట్టం సమర్థ అమలుకు పీఏవోలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### ప్రజా ప్రయోజనానికే ఆర్‌టీఐ చట్టం.. చట్టబద్ధంగా పారదర్శక సమాచారమే లక్ష్యం -- రాష్ట్ర సమాచార కమిషనర్ చక్రవర్తి



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : సమాచార హక్కు చట్టం క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజా సమాచార అధికారులు అప్పీలేట్ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర సమాచార కమిషనర్ వి ఎస్ కే చక్రవర్తి అన్నారు. సమాచార హక్కు చట్టం అమలును పరిశీలించేందుకు సోమవారం కాకినాడ జిల్లాలో పర్యటించిన ఆయన, కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్‌కు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్వాగతం పలికారు. అనంతరం సమాచార హక్కు చట్టానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ, సెక్షన్ 4(1)(బి) ప్రకారం నిర్వహిస్తున్న సమాచారాన్ని స్వయంగా పరిశీలించారు. వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, అప్పీలేట్ అధికారులు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షలో ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించిన సమాచార అభ్యర్థనలు ఎక్కువగా వస్తున్నాయని పేర్కొంటూ, చట్టంలో నిర్దేశించిన గడువులోపు పూర్తి, సమగ్ర సమాచారాన్ని అందించడం ప్రతి పీఏవో బాధ్యత అని స్పష్టం చేశారు. అభ్యర్థి సమాచారాన్ని తెలుగులో కోరితే తప్పనిసరిగా తెలుగులోనే అందించాలని, సమాచారం ఆంగ్లంలో మాత్రమే ఉందనే కారణంతో తిరస్కరించడం సమంజసం కాదని తెలిపారు. అభ్యర్థి కోరిన భాషలో సమాచారం అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. దరఖాస్తులో కోరిన సమాచారం స్పష్టంగా లేదని భావిస్తే గడువు పూర్తయ్యే వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తుదారుని సంప్రదించి అవసరమైన వివరాలు తెలుసుకుని సహకరించాలని అన్నారు. అస్పష్టత పేరుతో చివరి రోజున దరఖాస్తును తిరస్కరించడం చట్ట స్ఫూర్తికి విరుద్ధమని, అలాంటి చర్యల వల్ల మొదటి, రెండో అప్పీల్స్ పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. థర్డ్ పార్టీ సమాచారానికి సంబంధించిన దరఖాస్తుల విషయంలో చట్టంలో పేర్కొన్న విధంగా నోటీసులు జారీ చేసి, సంబంధిత వ్యక్తి అభిప్రాయాన్ని కూడా అభ్యర్థికి తెలియజేయాలని సూచించారు. లేదంటే సమాచారం ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతున్నారనే అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను సక్రమంగా రికార్డుల్లో నమోదు చేయాలని, సంబంధిత శాఖకు ఐదు రోజుల్లోగా దరఖాస్తును బదిలీ చేసి నిర్ణీత గడువులో సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "కొత్తగా బాధ్యతలు స్వీకరించాను" అనే కారణాన్ని పీఏవోలు చెప్పకూడదని, ప్రభుత్వ ఉద్యోగులకు తరచూ బదిలీలు జరుగుతుంటాయని, అందువల్ల ప్రతి అధికారి సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మీడియాతో మాట్లాడిన రాష్ట్ర సమాచార కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రకారం కమిషన్ కేవలం రికార్డులు ఉన్నాయా లేదా అనే అంశాన్నే కాకుండా, వాటిని వెల్లడించడం వల్ల ప్రజా ప్రయోజనం ఉందా లేదా అన్న విషయాన్ని కూడా పరిశీలిస్తుందని చెప్పారు. ప్రజా ప్రయోజనం ఉన్న సందర్భాల్లోనే చట్టం ప్రకారం6 సమాచారం వెల్లడించే అంశాన్ని నిర్ణయిస్తామని వివరించారు. అదేవిధంగా, సెక్షన్ 8(1)(జే) కింద వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని, థర్డ్ పార్టీ సమాచారాన్ని ఎంతవరకు ఇవ్వాలి, ఏ సందర్భాల్లో ఇవ్వకూడదు అనే అంశాలను చట్ట నిబంధనల ప్రకారమే నిర్ణయిస్తామని తెలిపారు. ఇటీవల ఒకే అంశంపై పదేపదే పిటిషన్లు దాఖలు చేస్తున్న కొన్ని వ్యవహారాలు కమిషన్ దృష్టికి వచ్చాయని, అలాంటి అంశాలపై విచారణలు నిర్వహించామని, అవసరమైన సందర్భాల్లో కొందరిపై నిషేధాజ్ఞలు కూడా జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రస్తావనలో ఉన్న అంశాలను కూడా చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పీఏవోలు, అప్పీలేట్ అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, కళాశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఈ చట్టం ఉద్దేశ్యం, ప్రాధాన్యతపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ ,డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్, ఎస్ ఈ పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, ఈ ఈ మచ్చ రాజు, డిసిపి కృష్ణారావు, మేనేజర్ శిరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "శ్రీ మరిడమ్మ తల్లి జాతర మహోత్సవాలు"



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై – 13 : కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, అన్నవరం గ్రామంలో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందున్న శ్రీ మరిడమ్మ తల్లి ఆలయం నందు జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.మరిడమ్మ అమావాస్య సందర్భంగా ఆలయానికి ఉదయం నుంచి స్థానిక భక్తులు,చుట్టు ప్రక్కల గ్రామస్థులు వేలాదిగా తరలివచ్చారు. వేకువ జాము నుంచి భక్తులు, గ్రామస్థులు అమ్మవారికి చీర, రవిక,గాజులు, పసుపు, కుంకుమ చలివిడి, వడపప్పు, విశేష నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఆలయం వద్ద రద్దీకి అనుగుణంగా, అమ్మవారిని దర్శించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయకమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.ఉదయం నుండీ రాత్రి వరకూ భక్తులు వేలాదిగా తరలివచ్చి మరిడమ్మ తల్లిని దర్శించి, మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులందరికీ పులిహోర, ప్రసాదాలు పంపిణీ చేసారు.ఈసందర్భంగా ఆలయాన్ని వివిధ సుగంధభరిత పుష్పాలతో సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారిని వెండి ఆభరణములు, పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణగావించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మరిడమ్మతల్లిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వ నాయకులు ప్రత్యేక పూజలు శ్రీ మరిడమ్మ వారి అమావాస్య సందర్భంగా అమ్మవారిని కూటమి ప్రభుత్వ నాయకులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు మరియు ,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా.శివ, ప్రత్తిపాడు నియోజక వర్గ నాయకులు అంబటి రాంబాబు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పర్వత సురేష్,కామర్సు చిరంజీవి రావు,ఇందుగపల్లి.చంటి,స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీర్ల సూరిబాబు, బొమ్మిడి సత్యనారాయణ,మద్దు వీరబాబు, కందిపల్లి నేరిబాబు తదితరులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం వద్ద వీరికి ఆలయ కమిటీ సభ్యులు వర్రే సత్యకుమార్ (బుజ్జి), సప్పా కన్నారావు,బొబ్బిలి వెంకన్నబాబు, మత్తల మరిడయ్య తదితరులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు.

# సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి 117 నూతన వరద గేట్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన





ఆత్రేయపురం / ధవళేశ్వరం , 13(జిఎస్ బి వార్త) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఘనంగా నిర్వహించిన సభలో ప్రజాప్రతినిధుల ప్రసంగాలు ధవళేశ్వరం నూతన సర్థర్ రాష్ట్ర వరద వరద గేట్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన. శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సభాధ్యక్షులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ప్రారంభోపన్యాసకులు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ ప్రసంగించారు.

### గోదావరి డెల్టా రైతాంగ రక్షకుడు సీఎం చంద్రబాబు నాయుడు: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

పేద ప్రజలకు సేవ చేసేందుకు భగవంతుడు ప్రసాదించిన అవకాశంగా భావించి, రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న దూరదృష్టి కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి జలాలను సద్వినియోగం చేసి డెల్టా రైతాంగానికి సుస్థిర సాగుకు పునాది వేస్తే, నేడు అదే వారసత్వాన్ని పరిరక్షించే బాధ్యతను ముఖ్యమంత్రి స్వీకరించరన్నారు. రూ.152.95 కోట్లతో 117 వరద గేట్ల ఆధునీకరణ పనులను ప్రారంభించడం చరిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ధవళేశ్వరం బ్యారేజీ వంటి సాగునీటి వ్యవస్థల నిర్వహణ, ఆధునీకరణ పనులకు గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత లభించలేదని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టడం అభినందనీయమని అన్నారు. సెంట్రల్ డెల్టా పరిధిలోని రెండు లక్షల ఎకరాల సాగుభూములకు ఉపయోగపడే లొల్ల లాకుల నిర్మాణానికి రూ.74 కోట్ల నిధులు ఇవ్వడం ముఖ్యమంత్రి రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. బిందు సేద్యం, వ్యవసాయ యంత్రీకరణ, డ్రోన్ల వినియోగం, కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవసాయం, రైతు బజార్ల అభివృద్ధి వంటి సంస్కరణలను ప్రస్తావించారు. గోదావరి డెల్టా మోడరనైజేషన్ ఎత్తును వేగవంతం చేయడం, లంక భూములకు క్రోయిన్ల నిర్మాణం, ఏటిగట్ల పెంపు, వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి, పిచ్చుకలంకను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడం వంటి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

### డెల్టా రైతాంగానికి శాశ్వత భరోసా కల్పించే కార్యక్రమం: జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజలందరికీ స్వాగతం పలికారు. ఉభయ గోదావరి జిల్లాలకు సాగునీరు, తాగునీరు బ్యాంకింగ్ జిల్లా ధవళేశ్వరం గోదావరి డెల్టా చరిత్రలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే సుమారు 10.13 లక్షల ఎకరాలకు నీటి సరఫరా మరింతగా సాగుతుంది. రూ.152.95 కోట్లతో 117 గేట్ల మార్పిడికి శ్రీకారం చుట్టడం డెల్టా రైతాంగానికి శాశ్వత భరోసాని కల్పిస్తూ ముఖ్యమంత్రికి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో గోదావరి డెల్టా సాగునీటి రంగానికి పూర్వవైభవం: మంత్రి డా. నిమ్మల రామానాయుడు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ధవళేశ్వరం బ్యారేజీ గోదావరి డెల్టాకు జీవనాడి అని వెలుగులోకి, కేంద్ర జల సంఘం సూచనల మేరకు బ్యారేజీ భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి గత పదవీకాలంలో కొత్త గేట్లు ఏర్పాటు చేసి గుర్తుచేస్తూ, ప్రస్తుతం మిగిలిన 117 గేట్లను రూ.150 కోట్లకు పైగా ఖర్చుతో మార్చినట్లు తెలిపారు. డెల్టా కాలువలు, డ్రైన్లు, లాకులు, షట్టర్ల నిర్వహణతో పాటు సాగునీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులకు 48 గంటల్లోనే ధాన్యం చెల్లింపులు జరిగేలా పారదర్శక వ్యవస్థను అమలు చేస్తున్నామని వివరించారు.

### గోదావరి డెల్టా అభివృద్ధికి దర్శనిక నిర్ణయాలు: మంత్రి కందుల దుర్గేష్

రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ డెల్టా రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 117 వరద గేట్ల పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టడం చరిత్రాత్మక నిర్ణయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందింది. రైతుల కోసం 'అన్నదాత సుఖీభవ', పేదల కోసం ఎన్టీఆర్ భరోసా, మహిళల కోసం దీపం–-2.0, స్త్రీశక్తి వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పిచ్చుకలంకలోని 62 ఎకరాల భూమిని సమగ్ర పర్యాటక అభివృద్ధికి వినియోగించుకునేఎ జీవోలో అవసరమైన సవరణలు ముఖ్యమంత్రిని కేటాయించాయి. గోదావరి డెల్టా అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు.

### నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నాం: ఎంపీ గంటి హరీష్ మాధుర్

అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి. ధవళేశ్వరం బ్యారేజీ వరద గేట్ల ఆధునీకరణ పనులను ప్రభుత్వం ప్రారంభించిందని, గతంలో పూర్తికాని పనులను ఇప్పుడు వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. అమరావతి నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు. కొబ్బరి రైతులకు అండగా నిలుస్తోందని, అమలాపురం ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి సహకారంతో త్వరలోనే సాకారం చేస్తున్నామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ తెలిపారు.

# అక్రమ ఫ్లెక్సీలపై కఠిన చర్యలు తీసుకోండి

### కలెక్టర్‌కు న్యాయవాదుల వినతి



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : నగరంలో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు, బ్యానర్లను తక్షణమే నియంత్రించాలని కాకినాడకు చెందిన పలువురు న్యాయవాదులు సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నగరంలో విచ్చలవిడిగా వెలుస్తున్న ఫ్లెక్సీల కారణంగా పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, ప్రధాన రహదారులపై ఏర్పాటు చేస్తున్న భారీ ఫ్లెక్సీలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడమే కాకుండా ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతోందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత జిల్లాలోనే ఫ్లెక్సీల సమస్య తీవ్ర స్థాయిలో ఉండటం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. గతంలో జిల్లా యంత్రాంగం నో ఫ్లెక్సీ జోన్ గా ప్రకటించిన ప్రాంతాల్లో కూడా నిబంధనలను ఉల్లంఘిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ అంశంపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలు కూడా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని వివరించిన న్యాయవాదులు, కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి అక్రమ ఫ్లెక్సీలు, బ్యానర్లపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో న్యాయవాదులు కుంచె లారెన్స్, ఇంజ ప్రతాపరెడ్డి, నున్న వెంకట కృష్ణారావు, కరీం, జ. చక్రధర, ఇంకా పలువురు న్యాయవాదులు ఉన్నారు.

## సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ. 1,00,116/- విరాళం

అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై – 13 : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి గన్నవరం వాస్తవ్యులు అమరవది గోవిందరెడ్డి సోమవారం రూ.1,00,116/- విరాళమును దేవస్థానం ఏఈవో పాలంకి జగ్గారావు కు అందజేసారు. ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో వైశాఖ శుద్ధ ఏకాదశి రోజున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఏఈఓ జగ్గారావు అభినందించి సత్యదేవుని ఫొటో, ప్రసాదం అందజేశారు .ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎన్ రాజు పాల్గొన్నారు.



# పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డి.ఆర్.కె. రెడ్డి బాధ్యతల స్వీకరణ



పిఠాపురం, జూలై 13:(జిఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఆర్.ఆర్.బి. హెచ్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన ప్రిన్సిపాల్‌గా డి.ఆర్.కె. రెడ్డి ఈరోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి జ్యోతుల రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై నూతన ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జ్యోతుల రాంబాబు మాట్లాడుతూ, "విద్యార్థుల సమగ్రాభివృద్ధే ప్రతి విద్యాసంస్థ లక్ష్యంగా ఉండాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రతిష్ఠను మరింత పెంచేందుకు అధ్యాపకులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయాలి. నూతన ప్రిన్సిపాల్ డి.ఆర్.కె. రెడ్డి అనుభవం, నాయకత్వం కళాశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందించాలని" సూచించారు. ఇంటర్మీడియట్ విద్యారంగంలో విశేష సేవలందించి పదవీ విరమణ పొందిన మాజీ ప్రిన్సిపాల్ పాకా చందరరావు మాట్లాడుతూ, "ఈ కళాశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేయడం ఆనందదాయకం. డి.ఆర్.కె. రెడ్డి నాయకత్వంలో కళాశాల మరిన్ని విజయాలను సాధిస్తుందని విశ్వసిస్తున్నాను. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అందరూ సహకరించాలని" కోరారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ప్రిన్సిపాల్ డి.ఆర్.కె. రెడ్డి మాట్లాడుతూ, "నాపై ఉంచిన విశ్వాసానికి ఉన్నతాధికారులకు, కళాశాల కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. కళాశాల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాల సాధన కోసం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులతో సమన్వయంతో పనిచేస్తాను. ఈ కళాశాలను జిల్లాలో ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఓ. లక్ష్మీనారాయణ, రామకృష్ణ, డి.వి.వి. నాగేశ్వరరెడ్డి, కాశీ విశ్వనాథం, ఈ. జే. డేనియల్, కళాశాల ఆఫీస్ ఇన్‌చార్జ్ పల్లా సురేష్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ జ్యోతుల రాంబాబు గారు, మాజీ ప్రిన్సిపాల్ శ్రీ పాకా చందరరావు గారు, కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది నూతన ప్రిన్సిపాల్ శ్రీ డి.ఆర్.కె. రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆకస్మిక మృతులను పరామర్శించిన వరసాల



గోకవరం జూలై 13 జి ఎస్ బి వార్త : ఇటీవల తంటికొండ గ్రామానికి చెందిన బద్దిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ గారి కుమార్తె మనవళ్ళు అకస్మిక మరణం చెందిన విషయు శీతెలుసుకున్న మాజీ ఎంపీటీసీ వరాసాల ప్రసాద్ గారు ఈరోజు తంటికొండ లోని నాగ సూర్య సత్యనారాయణ ఇంటికి వెళ్లి నాగ సూర్య సత్యనారాయణ ని పరామర్శించి వారిని ఓదారచిన్నారు వారితో పాటు గొంగటి కోటేష్,రవి, సతీష్, పాల్గొన్నారు

వార్త
RNI AP BIL14872/2024
14-07-2026

# గ్రేటర్ కాకినాడ విలీనం, ఎన్నికలపై వెంటనే ప్రకటన చేయాలి

**దూసర్లపూడి రమణరాజు డిమాండ్**



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : కాకినాడ చట్టపరమైన నిర్లక్ష్యం, ప్రభుత్వాల మీనమేషాల వల్ల తీవ్రంగా నష్టపోతోందని కాకినాడ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 1866లో కేవలం 25 వేల జనాభాతో ఏర్పడిన కాకినాడ మున్సిపాలిటీ, నేడు 5.5 లక్షల జనాభాకు పెరిగినా విస్తీర్ణం పెంచకపోవడం వల్ల నూతన టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు చోటు లేక ఒక 'మరుగుజ్జు' గా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే సాంకేతిక సమస్యలను పరిష్కరించి, వార్డుల విభజన పూర్తి చేసి, ఎన్నికలకు మార్గం సుగమం చేస్తూ వెంటనే అధికారిక ప్రకటన విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.?? అధికారుల జాప్యం వల్ల గత మూడేళ్లుగా కాకినాడ కార్పొరేషన్ రూ.30 కోట్ల కేంద్ర ఆర్థిక సంఘం నిధులను నష్టపోయింది. రాబోయే మార్చి (2027) దాటితే మరో రూ.10 కోట్లు కోల్పోయే ప్రమాదం ఉంది. విలీన గ్రామాలకు తీవ్ర అన్యాయం: గత 13 ఏళ్లుగా ఎన్నికలు లేని 6 విలీన గ్రామాలు ఏకంగా రూ.120 కోట్ల నిధులను కోల్పోయి కుంటుపడ్డాయి. నిధుల కొరత, స్థానిక ప్రజాప్రతినిధులు లేని దుస్థితి వల్ల జిల్లా కేంద్రమైన కాకినాడ నగరం మౌలిక వసతులు లేక పూర్తిగా నాశనమవుతోంది. గతంలో జరిగిన కుల గణన, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపట్టిన 'సమగ్ర కుటుంబ సర్వే' డేటా ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళల రిజర్వేషన్ల లెక్కలను పక్కాగా రూపొందించి కోర్టు ముందుంచాలని రమణరాజు కోరారు. తద్వారా పాత కోర్టు కేసులు, సాంకేతిక అడ్డంకులను తక్షణమే తొలగించాలని సూచించారు. నగర భవిష్యత్తు కోసం సమీప 24 గ్రామాలను విలీనం చేయాల్సిందే. అయితే ముందుగా 13 ఏళ్లుగా నరకం అనుభవిస్తున్న తూరంగి, ఇంద్రపాలెం, వలసపాకల, వాకలపూడి, రమణయ్యపేట, చీడిగ గ్రామాల విలీనాన్ని పూర్తి చేసి, ఈ ఆర్థిక సంవత్సరం (మార్చి 2027) లోపే గ్రేటర్ కాకినాడ ఎన్నికలు జరపాలి."?కేంద్ర జనాభా లెక్కల సాకుతో ఇంకా కాలక్షేపం చేస్తూ పోతే, ప్రజల్లో పేరుకుపోతున్న తీవ్ర అసహనం త్వరలోనే ప్రభుత్వ వ్యతిరేకతగా మారి గుణపాఠం చెప్పడం ఖాయం అని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా మున్సిపల్ పరిపాలన శాఖ, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని 'గ్రేటర్ కాకినాడ' విస్తరణ, మరియు ఎన్నికల నిర్వహణపై తక్షణమే స్పష్టమైన అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

# పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోరుతూ జనసేన ప్రత్యేక పూజలు



సామర్లకోట, జూలై 13, జి ఎస్ బి వార్త : జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఇటీవల ముంబైలో విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలో మరింత ఉత్సాహంగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ సోమవారం పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో డిసిసిబి చైర్మన్ దంపతులు, పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు, చేపట్టారు. స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. సోమవారం ఆర్ద్ర నక్షత్రం మాస శివరాత్రి సందర్భంగా ఎంతో ప్రత్యేకమైన పర్వదినంగా భావించి ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆరోగ్యం బాగుండాలని అతి త్వరలోనే కోలుకొని ప్రజా జీవితంలో అడుగుపెట్టి సుపరిపాలన ప్రజలకు అందించాలని వారు ఆకాంక్షించారు. భీమేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకం, బాల త్రిపుర సుందరి అమ్మవారికి లక్ష కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నాయకుడన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా జీవితంలోకి వచ్చి రాష్ట్ర అభివృద్ధి, సుపరిపాలన, ప్రజా సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా జనసేన శ్రేణులు ప్రార్థనలు నిర్వహించడం వారి నాయకుడిపై ఉన్న అభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు. భగవంతుని కృపతో పవన్ కళ్యాణ్ గారూమా త్వరగా కోలుకొని ప్రజల ఆశయాల సాధనలో మళ్లీ ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాస్ (సరోజ్ వాసు), మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిద్దు భావన్నారాయణ, పిట్టా జానకి రామారావు. మంచెం సాయిబాబు, అత్తిలి కృష్ణ, పెంకె వెంకటలక్ష్మి, భీమేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త అలోక్ చంద్ర, సామర్లకోట మండల అధ్యక్షులు పబ్బినీడి ఈశ్వర్రావు, పెద్దాపురం మండల అధ్యక్షులు శివబాబు, సామర్లకోట మండల యూత్ అధ్యక్షులు మలిరెడ్డి బుచ్చిరాజు, మొటూరు నగేష్, షేక్ సూరజ్, మడగల శ్యామ్ కుమార్, కొప్పుల వాసు, గంట రాంబాబు, గొల్లపల్లి దుర్గారావు, ఆనందాల శీను, తుమ్మల ప్రసాద్, పస్పీర్ వెంకటేశ్వరరావు, స్వాట్ చంద్రశేఖర్, జనసేన పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో భీమేశ్వరుని జన్మ నక్షత్ర పూజలు...

**ఆలయానికి పోటెత్తిన భక్తులు**



సామర్లకోట, జూలై 13, జి ఎస్ బి వార్త : పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి జన్మ (ఆరుద్ర) నక్షత్ర పూజలు సోమవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కంటే జగదీష్ మోహన్,ఈవో బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు శర్మ వెంకన్న శర్మ వినయ్ శర్మ సత్య నారాయణ మూర్తి తదితర పండితులు భీమేశ్వర స్వామికి ఆశ్లేష జన్మ నక్షత్ర పూజలను, బాల త్రిపుర సుందరీ దేవికి సహస్ర కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు సోమవారం కావటం, ఇదేరోజు మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం తిది కావడంతో ఈ రోజును అత్యంత పవిత్రమైన రోజుగా భావించి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. దానితో ఆలయం ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో కిటకిట లాడింది. ఆలయ ద్వజస్తంభం వద్దగల శివలింగానికి అభిషేక పూజలు చేసేందుకు భక్తులు ఎగబడ్డారు. అలాగే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులుతీరి గంటలపాటు సమయం వెచ్చించి ఎదురు చూసారు. ఆరుద్ర నక్షత్ర రోజున ఆశ్లేష నక్షత్ర జాతకులు స్వామి వారిని దర్శిస్తే మంచి ఫలితాలు చేకూరుతాయని ఆలయ వేద పండితులు సోమేశ్వర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు ప్రత్యేకతను గూర్చి ఆయన భక్తులకు వివరించారు. కాగా ఆలయంలో ప్రముఖ సినీ నటి "కోర్ట్ " చిత్రంలోని హీరోయిన్ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. కాగా ఆలయంలో భక్తులకు ఆలయ ధర్మకర్తలు వివిధ సేవలను అందజేశారు.

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధ్యాపకుల కొరత, మౌలిక సదుపాయాల లేమి, పుస్తకాలు, ప్రయోగశాలల కొరత వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.అదనపు ఫీజుల రద్దు: విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) సెక్షన్ 12(1)(జ) కింద ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న ట్యూషన్, అడ్మిషన్, గేమ్స్, బిల్డింగ్ ఫండ్ వంటి అన్ని రకాల అదనపు ఫీజులను రద్దు చేయాలి. నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన రూ. 6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ పేద విద్యార్థులు ఇంజనీరింగ్ కాలేజీల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం: ప్రతి మండలంలో కనీసం ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అధిక ఫీజులు వసూలుచేస్తున్నయాజమాన్యాలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు కె. లక్ష్మి ప్రసన్న, మనోహర్, పార్వతి తదితరులు పాల్గొన్నారు

# ఎటీఆర్ గోడౌన్స్ పై నుండి పడిపోయిన అనిల్ కు నష్టపరిహారం ఇవ్వాలి.

**గేట్ ఎదుట ఫిషింగ్ హార్బర్ పేట మత్స్యకారులు, సిఐటియు నిరసన.**



కాకినాడ జూలై 13 జి ఎస్ బి వార్త : కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామం లో ఉన్న ఎటీఆర్ పాత గోడౌన్స్ రిపేర్ లో భాగంగా మే 25 వ తారీఖున ఉదయం పై నుండి పడిపోయారు తీవ్ర గాయాలయ్యాయి. చెయ్యి రెండు చోట్ల, కాలు, కంటి పైన ఎముక విరిగిపోవడంతో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 40 రోజులు వైద్యం తీసుకోవడం జరిగింది. ఎటీఆర్ యాజమాన్యం కనీసం ఆసుపత్రికి కూడా రాలేదు. తీవ్ర గాయపడిన అనిల్ కి నష్టపరిహారం ఇవ్వాలని ఇతర ఆపరేషన్ చేయించాలని యాజమాన్యం ను పదే పదే కోరిన పట్టించుకోకపోవడంతో ఫిషింగ్ హార్బర్ పేట మత్స్యకారులు ఎటీఆర్ గోడౌన్స్ గేటు ఎదురుగా టెంట్ వేసి ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడుతూ ఏటీఆర్ గోడౌన్స్ యాజమాన్యంతో నెల రోజులు పాటు ఫోన్ ద్వారా చర్చలు జరిపిన యాజమాన్యం స్పందించకపోవడంతో కార్మికుల ఆందోళన చేశారన్నారు. కార్మికుడు అనిల్ కు మెరుగైన వైద్యం కోసం అలాగే ఆరు నెలలు విశ్రాంతి కోసం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం ఇచ్చేవరకు సిఐటియు అండగా ఉండి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అనిల్ కు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషింగ్ హార్బర్ పేట స్థానికులు సరోజ, లక్ష్మి, వెంకటలక్ష్మి, చిన్న, ఈశ్వర్, సిఐటియు నాయకులు రామకృష్ణ, నాగేంద్ర, నూకరాజు, త్రిమూర్తులు, సాయి కృష్ణ, మధు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భావప్రకటన స్వేచ్ఛను హరిస్తున్న కూటమి ప్రభుత్వం -

**వైస్సార్సీపీ కార్యదర్శి వెంకన్నాయుడు**



అమలాపురం జులై 14 ( జియస్ బి వార్త) : ప్రజా వ్యతిరేక విధానాలపై గళం విప్పుతున్న వైస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేదించడం సరికాదు. ఇప్పటివరకు ఈ రెండేళ్లలో మా పార్టీ అధ్యక్షులు జగన్మోహనరెడ్డి పత్రికా విలేకర్ల సమావేశాలలో అడిగిన ఏ ఒక్క దానికయినా సమాధానం చెప్పేరా అని మేము అడుగుతున్నాం. అటు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ మొదలు ఇప్పటి రాజధాని రైతులకు జరుగుతున్న అన్యాయం వరకు.లోపాయికరి ఒప్పందాలతో ప్రభుత్వ భూములను 99పైసలకి ఎకరం అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేస్తున్న విషయంనుండి రైతులకు ఏపంటలోనూ కిట్టుబాటు ధరలు ఇవ్వలేక విఫలమైన విధానం ప్రశ్నిస్తే వేధింపులకు గురి చేయడం ప్రజాస్వామ్యంలో వాక్ స్వాతంత్ర్యంహాక్కును కాలరాయడమే. అధికారంలోకి రావడానికి అబద్దపు హామీలు ఇచ్చి, ఈరోజు మీరు ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే తప్పేమిటి అని మేము అడుగుతున్నాం. ఈరోజుకి మీరు చేసిన అప్పు సుమారు 4 లక్షల కోట్లు, ఏ విధమైన సంక్షేమాన్ని ఇవ్వకుండా చేసిన అప్పుకి లెక్కచేప్పకపోవడానికి కారణమేమిటి? ఈ రెండేళ్లలో ఒక్క ఇళ్ల పట్టాగాని, ఒక కొత్త పింఛను గానీ ఇవ్వని మీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండకడుతూనే ఉంటాము.కేసులకి భయపడే ప్రసక్తేలేదు.అని మండపేట వైయస్ ఆర్ సీపీ , కార్యదర్శి, వైస్సార్సీపీ నాయకుడు వెంకన్న నాయుడు తెలిపారు తెలిపారు

# ప్రజా ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతతో స్పందించి సకాలంలో పరిష్కరించాలి..

**పీజీఆర్ఎస్ కు 392 అర్జీలు.. -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదులపట్ల అధికారులు అత్యంత బాధ్యతా యుతంగా స్పందించి, అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్..డీఆర్ఓ డా.టి.తాప్పేనాయక్, జెడ్పీ సీఈఓ లక్ష్మణరావు, సీపీఓ పి.త్రినాథ్, జిల్లా స్వర్ణ గ్రామ వార్డు అధికారి జె.వేణుగోపాల్, డీడీఓ పి.వాసుదేవ రావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు,డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం వంటి అంశాలపై మొత్తం 392 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ఆ దిశగా అధికారులు అలసత్వాన్ని వీడి ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని స్పష్టం చేశారు. మానవీయ కోణంలో స్పందిస్తూ పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీలను కేవలం సాంకేతికంగానే కాకుండా, మానవీయ కోణంలో పరి శీలించి పరిష్కరించాలని అధి కారులకు దిశానిర్దేశం చేశారు. పీజీఆర్ఎస్ కు వచ్చే పౌరులతో అధికారులు సౌమ్యంగా, మర్యాదగా వ్యవహరించాలని, దీని ద్వారానే ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం, మంచి భావన కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిం వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.150 కోట్లతో ధవళేశ్వరం బ్యారేజి 117 గేట్ల ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



ఆత్రేయపురం ( జి ఎస్ బి వార్త) జూలై 13 : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాతగా, రైతు పక్షపాతిగా, అధికారం అంటేనే బాధ్యతగా పేద ప్రజలకు సేవ చేయడానికి భగవంతుడు ఇచ్చిన అవకాశంగా భావిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. ధవలేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి 117 నూతన గేట్ల ఏర్పాటు, మరమ్మత్తు పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం ఈ ప్రాంత రైతులు చేసుకున్న అదృష్టమని ఎమ్మెల్యే బండారు కొనియాడారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పిచ్చుకలంకలో ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి సభలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, ఎంపీ హరీష్ మాధుర్, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, తన సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు ప్రసంగిస్తూ రైతు ఇరిగేషన్ శాఖామంత్రిగా ఉంటే ఆ శాఖ అద్భుతమైన పనితీరు కనబరుస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ప్రత్యేకంగా ప్రశంసించారు. నాడు కాటన్ మహాశయుడు సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు అన్నం పెడితే,ఈ బ్యారేజీని కాపాడటానికి నేనున్నాను అంటూ 117 గేట్ల ఆధునికీకరణ పనులు రూ.150 కోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టారని, ఈ ప్రాంత ప్రజల పట్ల రైతుల పట్ల ఆయనకున్న ప్రేమాభిమానాలకు ఇది నిదర్శనమన్నారు. వైసిపి ప్రభుత్వంలో బ్యారేజ్ గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని, బేరింగ్లు కూడా బిగించలేదని, చిన్న చిన్న మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడంతో బ్యారేజీ అస్తిత్వమే ప్రమాదంలో పడిందన్నారు. ఈ అంశాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యారేజీకి ఎటువంటి ప్రమాదం జరగకూడదు, గోదావరి డెల్టా రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదనే ఆలోచనతో బ్యారేజీ ఆధునీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రైతాంగం పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నారని ప్రశంసించారు. నీటిపారుదల రంగానికి, రైతుల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. సెంట్రల్ డెల్టాను కాపాడడానికి లొల్ల లాకుల పునర్నిర్మాణానికి నిధులు కోరితే వెంటనే రూ.74.20 కోట్లు మంజూరు చేశారని గుర్తుచేశారు. అందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాటన్ ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థను కాపాడే శక్తి ముఖ్యమంత్రి చంద్రబాబుకి మాత్రమే ఉందన్నారు. ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రికి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వాడపల్లి దేవస్థానం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే బండారు కోరారు. అలాగే పిచ్చుకలంకను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, ఏటిగట్ల బలోపేతానికి నిధులు కేటాయించాలని, నదీ కోత నివారణకు, కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయ నిర్మాణానికి వ్యవసాయ మార్కెట్ కు సంబంధించిన స్థలం కేటాయింపు, కొత్తపేట ఎమ్మార్వో కార్యాలయం నిర్మాణానికి నిధుల కేటాయింపు, వంతెనల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు.

# వెంకన్న నిత్య అన్నప్రసాద వితరణకు విరాళం

ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) జూలై 13 పెద్దాపురం వాస్తవ్యులు మాదె లలిత మరియు వారి కుటుంబ సభ్యులు ? 1,00,008/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## లెనిన్.. సెలబ్రేషన్స్ దాటి రియాలిటీ లోకి!



ఏ సినిమాకైనా ఓపెనింగ్ వీకెండ్ ఇచ్చే ఊపు ఒక ఎత్తు, ఆ తర్వాత వచ్చే సోమవారం ఎదురయ్యే అసలైన ఛాలెంజ్ మరో ఎత్తు. మొదటి మూడు రోజులు థియేటర్ల దగ్గర కనిపించే సందడి, ఫ్యాన్స్ హడావుడి వేరుగా ఉంటాయి. అఖిల్ లేటెస్ట్ మూవీ లెనిన్ తన మొదటి వీకెండ్ ని పూర్తిగా వాడుకుంది. ఐతే ఆరంభంలో వచ్చే భారీ వసూళ్ల జోరును పక్కన పెడితే, అసలైన బాక్సాఫీస్ జాతకం మాత్రం వర్కింగ్ డేస్ లోనే బయటపడుతుంది. తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్లలో ఆదివారం సాయంత్రం, రాత్రి ఆటలకు ప్రేక్షకులు బాగానే వచ్చారు. దీనివల్ల ప్రారంభంలో ఒక మంచి మొమెంటం దక్కిన మాట వాస్తవమే. కాకపోతే ఈ జోష్ కేవలం శని, ఆదివారాల సెలవులకే పరిమితం కాకుండా వారంతం దాటిన తర్వాత కూడా థియేటర్లలో కంటిన్యూ అవ్వడం ముఖ్యం. అప్పుడే సినిమా కమర్షియల్ గా లాంగ్ రన్ లో ఏ రేంజ్ లో నిలబడుతుందనే దానికి ఒక పటిష్టమైన బేస్ దొరుకుతుంది. ప్రస్తుతం ట్రేడ్ సర్కిల్స్ లో నడుస్తున్న టాక్ ప్రకారం, ఈ రగ్గడ్ పీరియాడిక్ డ్రామాకు జనాల నుండి ఇంకాస్త బలమైన మౌత్ టాక్ సపోర్ట్ రావాల్సి ఉంది. కేవలం ఇండస్ట్రీ వర్గాల హడావుడి, ప్రమోషన్ల జోరుతోనే సరిపోదు. థియేటర్ కి వచ్చే సాధారణ ప్రేక్షకులు ఇచ్చే రిపోర్ట్స్ మాత్రమే సినిమా ఫేట్ ని డిసైడ్ చేస్తాయి. మారిన నేటి తరం అభిరుచులకు ఈ పల్లెటూరి పగ, ప్రతీకారాల కథ ఎంతవరకు కనెక్ట్ అవుతుందో చూడాలి. ఈ మూడు రోజుల రన్ లోనే అఖిల్ గత కొన్ని చిత్రాల లైఫ్ టైమ్ వసూళ్లను ఈ సినిమా దాటేసింది. అతని కెరీర్ లోనే ఇది ఒక భిన్నమైన బాక్సాఫీస్ గ్రాఫ్ ని చూపిస్తోంది. కానీ ఈ ప్రారంభపు వేగం రాబోయే రోజుల్లో కూడా ఇలాగే కంటిన్యూ అయితేనే బిజినెస్ పరంగా అందరూ సేఫ్ జోన్ లోకి వచ్చే అవకాశం ఉంటుంది. జస్ట్ ఓపెనింగ్స్ తోనే ఆడియన్స్ కంప్లీట్ గా సాటిస్ఫై అయ్యారని చెప్పలేం. లవ్ స్టోరీల ఇమేజ్ బౌండరీలను దాటి అఖిల్ చేసిన ఈ కొత్త మాస్ ప్రయత్నం ట్రేడ్ వర్గాల్లో ఒక ఆసక్తిని రేకెత్తించింది. క్లాస్ లుక్ పక్కన పెట్టి రస్టిక్ కథను ఎంచుకోవడం వల్ల ప్రారంభంలో అడ్వాంటేజ్ దొరికినా, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు రావడం సోమవారం నుంచే మొదలవుతుంది. ఈ కీలకమైన మండే టెస్ట్ లో లెనిన్ ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో ఇప్పుడే ముందే ఊహించడం కష్టం. బాక్సాఫీస్ వద్ద ప్రతి రోజూ లెక్కలు మారుతూనే ఉంటాయి. సెలబ్రేషన్స్ మూడ్ నుంచి బయటకు వచ్చి గ్రౌండ్ రియాలిటీని గమనిస్తే, ప్రేక్షకులే అంతిమ నిర్ణేతలుగా నిలుస్తారు. ఈ రస్టిక్ డ్రామా లాంగ్ రన్ లో ఎలాంటి సక్సెస్ ని నిలబెడుతుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. హడావుడి ముగిశాక వచ్చే రియల్ పబ్లిక్ టాక్ మీదే అంతా ఆధారపడి ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## మనవరాలి చేతుల మీదుగా.. నింగి కేగిన జానకమ్మ!



దక్షిణాది సహా.. అనేక భాషల్లో తన గాత్రమాధుర్యం ద్వారా వీనుల విందు చేసిన గాన కోకిల ఎస్ జానకి.. అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ఆమె కుమార్తె కూతురు అప్సర చేతుల మీదుగా జానకి గగనలోకానికి తరలిపోయారు. కర్ణాటకలోని మైసూరులో ఉన్న అపోలో ఆసుపత్రిలో శనివారం రాత్రి అనారోగ్య కారణాలతో 88 ఏళ్ల జానకి తుది శ్వాస విడిచారు. ఈ వార్త.. అశేష సంగీత అభిమానులను కన్నీటి పర్యంతం చేసింది. ప్రధాని నుంచి ముఖ్యమంత్రుల వరకు జానకి కి నివాళులర్పించారు ఇసకేస్తే రాలనంత! మైసూరులోని మహారాజా కళాశాల ప్రాంగణంలో ఉన్న మైదానంలో ఆదివారం ఉదయం నుంచి జానకి పార్థివ దేహాన్ని అభిమానుల సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ చిత్రసీమల నుంచి అనేక మంది అభిమానులు, సంగీత దర్శకులు, గాయకులు తరలి వెళ్లి.. జానకికి కడసారి వీడ్కోలు పలికారు. ఆమె స్మృతులను నెమరువేసుకున్నారు. ప్రముఖ గాయని చిత్ర.. కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం.. కర్ణాటక ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో జానకి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసింది. పోలీసులు బ్యాండు మేళం నడుమ జానకి కుమార్తె కూతురు అప్సర విద్యుల అమ్మమ్మకు చివరి కార్యక్రమాలు నిర్వహించారు. హిందూ సంప్రదాయంలో జరిగిన అంతిమ సంస్కారాలకు కర్ణాటక ప్రభుత్వం తరఫున పలువురు మంత్రులు హాజరయ్యారై.. జానకమ్మ గౌరవార్థం పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనేక మధురానుభూతులు.. పలు రాష్ట్రాలకు చెందిన సంగీత దర్శకులు, ప్రముఖ నటులు.. జానకమ్మతో తమకు ఉన్న మధురానుభూతులను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఇసైజ్ఞాని ఇళయ రాజా ఓ వీడియో విడుదల చేశారు. జానకమ్మ తో తనకు ఉన్న అనుబంధాన్ని ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. అలానే.. మలయాళ సంగీత రంగానికి చెందిన ప్రముఖులు కూడా వీడియోలు విడుదల చేసి తమ మధురానుభూతులు ఎల్లవేళలా నిలిచి ఉంటాయని పేర్కొన్నారు.

## వరుణ్ 'కొరియన్ కనకరాజు' టీజర్..




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కొరియన్ కనకరాజు టీజర్ విడుదలైన తర్వాత సినిమాపై హైప్ మరింత పెరిగింది. దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న ఆ హారర్ కామెడీ మూవీలో ఎంటర్టైన్మెంట్, థ్రిల్, యాక్షన్ ను కొత్త తరహాలో చూపించే ప్రయత్నం చేసినట్లు టీజర్ ఫుల్ క్లారిటీ ఇచ్చింది. ముఖ్యంగా రాయలసీమ నుంచి కొరియా వరకు సాగే స్టోరీ లైన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. టీజర్ ప్రారంభం నుంచే కొత్తదనాన్ని చూపించే ప్రయత్నం కనిపిస్తుంది. ఒకవైపు సాధారణ రాయలసీమ యువకుడిలా కనిపించే కనకరాజు.. మరోవైపు స్టైలిష్ కొరియన్ మాఫియా బాస్ గా వరుణ్ తేజ్ కనిపించడం కథపై క్యూరియాసిటీని పెంచుతోంది. ఆ రెండు భిన్నమైన షేడ్స్ ను ఎలా కలిపారన్న అంశాన్ని మాత్రం మేకర్స్ పూర్తిగా బయటపెట్టకుండా సస్పెన్స్ కంటిన్యూ చేశారు. వరుణ్ తేజ్ లుక్ టీజర్ లో మెయిన్ అట్రాక్షన్ గా నిలిచింది. రాయలసీమ యువకుడి పాత్రలో చాలా న్యాచురల్ గా కనిపించడంతో పాటు, కొరియన్ అవతార్ లో స్టైలిష్ గా, ఇంటెన్స్ గా కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. రెండు విభిన్న పాత్రల్లో కూడా ఆయన చూపించిన బాడీ లాంగ్వేజ్, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాపై అంచనాలను పెంచేలా ఉన్నాయి. టీజర్ లో మరో స్పెషాలిటీ కామెడీ. ముఖ్యంగా వరుణ్ తేజ్, సత్య మధ్య వచ్చే సన్నివేశాలు ఫుల్ గా ఎంటర్టైన్మెంట్ ను పంచేలా కనిపిస్తున్నాయి. హారర్ కామెడీకి అవసరమైన ఫన్నీ ఎలిమెంట్స్ ను దర్శకుడు ఈక్వల్ గా మిక్స్ చేసినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. భయం, నవ్వు రెండింటినీ ఒకేసారి అందించే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. టెక్నికల్ గా కూడా టీజర్ మంచి రెస్పాన్స్ సంపాదిస్తోంది. కొరియా లొకేషన్లను చూపించిన తీరు, ప్రతి ఫ్రేమ్ ను గ్రాండ్ గా చూపించిన సినిమాటోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది విజువల్స్ కు తగ్గట్టుగా సంగీత దర్శకుడు ఎస్. తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ టీజర్ కు మరింత బలం చేకూర్చింది. కొన్ని సన్నివేశాల్లో బీజీఎం థ్రిల్ ను పెంచగా, మరికొన్ని చోట్ల ఎంటర్టైన్మెంట్ కు తగ్గట్టుగా సాగింది. హీరోయిన్ గా రితికా నాయక్ నటిస్తున్న ఆ చిత్రాన్ని ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్, యూవీ క్రియేషన్స్, టీ-సిరీస్ సౌత్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రొడక్షన్ వాల్యూస్ టీజర్ లో క్లియర్ గా కనిపిస్తున్నాయి. విజువల్ క్వాలిటీ, మేకింగ్ స్టాండర్డ్ సినిమాపై మరింత నమ్మకాన్ని కలిగిస్తున్నాయి ఇప్పుడు కొరియన్ కనకరాజు మూవీ టీజర్ కేవలం కథను పరిచయం చేయడానికే పరిమితం కాకుండా, సినిమాలో ఉండబోయే ఎంటర్టైన్మెంట్ కు చిన్న ఉదాహరణగా చూపించినట్లు అనిపిస్తోంది. ఇండో- కొరియన్ బ్యాక్ డ్రాప్, వరుణ్ తేజ్ డ్యూయల్ షేడ్స్, హారర్ కామెడీ టచ్, స్టైలిష్ విజువల్స్ కలిసి ఆ చిత్రాన్ని ఆసక్తికరంగా మార్చాయి. టీజర్ కు వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ తో ఆగస్టు 7న విడుదల కానున్న ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ ను అందుకుంటుందన్న ఆసక్తి ఇప్పుడు సినీ ప్రియుల్లో నెలకొంది.



## షాకింగ్: బుట్టబొమ్మ ఈ లగ్జరీ అలవాటు ఖరీదు 1.5 కోట్లు!

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డేకు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో తెలిసిందే. పోస్ట్ పెట్టిందంటే చాలు అది క్షణాల్లో వైరల్ అవుతుంటుంది. ఈ బ్యూటీ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలు, వీడియోల గ్లింప్స్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తాజా పోస్ట్‌కు --యు జస్ట్ గోట్టా కీప్ ఇన్ లివిన్ , షేర్ చేసిన ఫోటోలకు తగ్గట్టుగానే ఈ లైన్స్, సరికొత్త షార్ట్ హెయిర్ లుక్ అభిమానుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. ప్రతి క్షణాన్ని ఎంతో అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్ తో జీవించే పూజ లైఫ్ స్టైల్ తమకు ఎంతో స్ఫూర్తిని ఇస్తోందంటూ ఫ్యాన్స్ క్రేజీ కామెంట్లు పెడుతున్నారు. ాశ్రీంశీ =ఘుఇ - భారీ చిత్రాల బాక్సాఫీస్ విజయంలో టికెట్ ధరల వ్యూహం? బుట్టబొమ్మ కొటేషన్ చూడగానే... అభిరుచితో జీవించడం అనేది ఆర్భాటంగా ఉండదు..అది క్రమశిక్షణలో, చిన్న చిన్న ఆనందాలలో, మంచి సంగీతంలో, వర్షపు రోజులలో, మనం జీవించి ఉన్నామనే భావన కలిగించే క్షణాలలో వ్యక్తమవుతుంది. కొంతమంది జ్ఞాపకాలను పోస్ట్ చేస్తారు. కానీ మీరు క్షణాలను..చివరి స్లైడ్ తర్వాత కూడా ప్రజలు గుర్తుంచుకునే ఒక జ్ఞాపకంగా మార్చేస్తారు... అంటూ నెటిజనులు పూజాను ప్రశంసించారు. అయితే ఈ పోస్ట్‌లో అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం పూజా హెగ్డే ఇంట్లోని సరికొత్త విలాసవంతమైన ఆడియో మ్యూజిక్ సెటప్. హోమ్ థియేటర్, మ్యూజిక్ లవర్స్ (ఆడియోఫైల్స్) కలలుగనే అత్యంత ఖరీదైన గ్లోయింగ్ ట్యూబ్స్ కలిగిన మెకింతోష్మ - ఇటాలియన్ ఉడ్‌వర్క్‌తో రూపొందిన సోనస్ ఫ్యాబర్ బ్రాండ్లకు సంబంధించిన వరల్డ్ క్లాస్ సౌండ్ సిస్టమ్‌ను తన ఇంట్లో ఏర్పాటు చేసుకుంది. ఈ హై-ఎండ్ మ్యూజిక్ సిస్టమ్ లైనప్ చూసి నెటిజన్లు.. టెక్ ప్రియులు ఒక్కసారిగా నోరెళ్లబెడుతున్నారు. ఈ క్రమంలోనే ఒక ఆడియో ఎక్స్‌పర్ట్ పూజా హెగ్డే హోమ్ మ్యూజిక్ సిస్టమ్‌లో ఉన్న ప్రతి పరికరం ఖరీదును లెక్కిస్తూ పెట్టిన కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాల ప్రకారం.. పూజ తన ఇంట్లో ఏర్పాటు చేసుకున్న సోనస్ ఫేబర్ హోమేజ్ వీవోఎక్స్ జి3 సెంటర్ స్పీకర్ ధర సుమారు 28 లక్షలు కాగా, సోనస్ ఫేబర్ హోమేజ్ వీవోఎక్స్ జి 5 ఫ్లోర్‌స్టాండర్స్ ధర సుమారు 63 లక్షలు. వీటితో పాటు అత్యంత శక్తివంతమైన మెకింతోష్ సి12000 ప్రీయాంప్ విలువ సుమారు 27 లక్షలుగా ఉ ంది. మ్యూజిక్ సిస్టమ్‌లోని మిగిలిన పరికరాలైన మెకింతోష్ ఎంసీ830 మోనోబ్లాక్స్ ధర సుమారు 8 లక్షలు కాగా.. మెకింతోష్ లాబ్స్ ఎం.ఎక్స్ 180 ఏవీ ప్రాసెసర్ విలువ దాదాపు 26 లక్షలుగా ఉంది. ఈ లెక్కన పూజా హెగ్డే ఏర్పాటు చేసుకున్న ఈ లగ్జరీ ఆడియో సిస్టమ్ మొత్తం విలువ అక్షరాలా రూ.1,53,00,000 (ఒక కోటి యాభై మూడు లక్షల రూపాయలు) కావడం విశేషం. కేవలం మ్యూజిక్ వినడం కోసమే ఒక స్టార్ హీరోయిన్ ఇంత భారీ మొత్తాన్ని ఖర్చు చేయడంతో ఇది కాస్తా సోషల్ మీడియాలో ఒక రేంజ్‌లో ట్రెండ్ అవుతోంది. ాశ్రీంశీ =ఘుఇ - వరుణ్ 'కొరియన్ కనకరాజు' టీజర్.. రాయలసీమ టు కొరియా హారర్ మ్యూజిక్ సిస్టమ్‌తో పాటు పూజా హెగ్డే వద్ద ఒక వింటేజ్ లుక్ కలిగిన -పెంటాక్స్ రేంజ్‌ఫైండర్- కెమెరా కూడా ఉన్నట్లు నెటిజన్లు ఈ పోస్ట్ ద్వారా గుర్తించారు. కేవలం జ్ఞాపకాలను ఫోటోలుగా



పోస్ట్ చేయడమే కాకుండా.. తన పోస్ట్‌ల ద్వారా ప్రతి ఒక్కరికీ ఒక కొత్త అనుభూతిని అందించే వినూత్న శైలి పూజా హెగ్డే సొంతమని నెటిజన్లు కొనియాడుతున్నారు. ప్రస్తుతం ఈ బుట్టబొమ్మ లగ్జరీ లైఫ్ స్టైల్ పోస్ట్‌కు లక్షల్లో లైకులు, కామెంట్లు వస్తూ సామాజిక మాధ్యమాల్లో దూసుకుపోతోంది. పూజా హెగ్డే నటించిన -జననాయగన్- సెన్సార్ కష్టాల నుంచి బయటపడి త్వరలో విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. దళపతి విజయ్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించారు.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Future Wars Will Still Be Won By Resolve And Soldiers : Defence Min Rajnath Singh



Visakhapatnam : Future wars may be fought with Artificial Intelligence, but they will still be won by national resolve, trained soldiers and robust military power, Defence Minister Rajanth Singh said on Saturday. Speaking at the commissioning ceremony of INA Mahendragiri here, Singh also said Andhra Pradesh has emerged as a new powerhouse of India's defence and aerospace manufacturing. SouthAsians & Diaspora "Future wars may be fought with Artificial Intelligence, but they will still be won by national resolve, trained soldiers and the capable military power. So, I would say that new technologies and conventional platforms are not opposed to each other, but supplement each other, complete each other. Without conventional platforms, new technologies are incomplete in themselves," he said.

According to Singh, it is certain that new technologies have certainly reshaped warfare, but they have not diminished the role of conventional warfare means. The strong conventional capability that is still necessary for the fulfilment of basic principles of war is as important as it was before. Describing INS Mahendragiri as part of the Project 17A Nilgiri-class stealth frigate programme, he said it was the sixth project 17A frigate and the last of the four warships built by MDL under the programme.

Calling it the concluding jewel of MDL's Project 17A series, he expressed confidence that the shipyard would continue building similar advanced warships. Recalling the induction of earlier Project 17A frigates, Singh said INS Nilgiri was commissioned in January 2025, INS Udaygiri and INS Himgiri in August 2025, INS Taragiri in April 2026 and INS Dunagiri in June 2026 before INS Mahendragiri joined the Navy on Saturday. Singh said INS Mahendragiri has a full-load displacement of about 6,670 tonnes, can attain speeds of up to 28 knots and is capable of simultaneously countering aerial threats, enemy surface vessels and submarinesas a multi-mission stealth frigate.

## PM Modi Holds Bilateral Talks with New Zealand Counterpart Luxon



Auckland: Prime Minister Narendra Modi held bilateral talks with his New Zealand counterpart, Christopher Luxon, in Auckland on Saturday (local time). The bilateral discussions were preceded by a ceremonial welcome at the Government House, where Prime Minister Modi was accorded a Guard of Honour. Later today, the Prime Minister is scheduled to interact with prominent business and sports personalities. Reflecting the strong people-to-people ties between India and New Zealand, the Prime Minister will also address a large gathering of the Indian diaspora, as per the Ministry of External Affairs (MEA).

On Friday, shortly after arriving in Auckland, PM Modi described his visit as "historic." In a post on X, he thanked Prime Minister Luxon for the welcome at the airport and highlighted that this is the first visit by an Indian Prime Minister to New Zealand in four decades. "Reached Auckland a short while ago. Thankful to Prime Minister Luxon for the welcome at the airport. This visit is historic, being the first Prime Ministerial visit to New Zealand in four decades," he wrote.

Sharing visuals of his arrival, PM Modi expressed optimism regarding his talks with PM Luxon on the bilateral partnership and his upcoming community address. "Look forward to holding talks with Prime Minister Luxon and discussing the complete range of the India-NZ friendship. I will also be addressing a community programme tomorrow in Auckland," he added. PM Modi arrived in Auckland on Friday and was greeted by Prime Minister Christopher Luxon, with whom he shared a warm embrace. This visit is taking place at the invitation of Prime Minister Luxon.

Following the signing of a Free Trade Agreement in April this year, this visit is expected to act as a catalyst to generate further momentum in trade and bilateral relations. The two leaders previously held a bilateral meeting in New Delhi on March 17, 2025, during Prime Minister Luxon's official visit to India. History Before arriving in Auckland, PM Modi concluded a highly successful visit to Australia, where he participated in the third Australia-India Annual Leaders' Summit with his Australian counterpart, Anthony Albanese. That visit marked a significant milestone in the two nations' six-year Comprehensive Strategic Partnership. The meeting, hosted in Melbourne, resulted in a landmark suite of agreements focused on reinforcing Indo-Pacific security architecture, securing critical mineral supply chains, and accelerating the transition to clean energy.

## TMC Loyal Side At Calcutta HC For No Access To 3 Frozen Bank Accounts



Kolkata: A day after getting an interim relief from the Calcutta High Court to run its three frozen bank accounts through an HC-appointed special officer to meet daily expenses, Trinamul Congress supremo Mamata Banerjee and her loyalists again moved the HC for failing to operate them still due to a similar action by the Enforcement Directorate (ED) in its money laundering probe. Their counsel Kishor Dutta drew the attention of Justice Krishna Rao at the HC to their grievance on Friday. He alleged that Ms Banerjee's followers can not access their party's three accounts at a private bank as the ED also froze them with a total balance of ?440.42 crores under the Prevention of Money Laundering Act recently following the steps of the Bidhannagar City Police. Mr Dutt further pointed out that the stalemate unfolded even after Justice Sougata Bhattacharya of the HC granted Ms Banerjee's loyalists limited access on Thursday to the three bank accounts through supervision of a special officer, Subrata Talukdar, also a retired judge. After hearing his submission, Justice Rao allowed them to file a petition. The matter is expected to be heard next week. Meanwhile, Ms Banerjee's camp suffered yet another blow as the state police froze 12 more bank accounts of their party in two phases. These accounts, which exist in some PSU and private banks in and around Kolkata, are estimated to have nearly ?1000 crores in deposits, according to sources.

## Russia Attacking Kyiv with Missiles, Explosions Heard



KYIV, Ukraine: AFP journalists heard two series of explosions in Ukraine's capital Kyiv on Saturday, with an air alert siren sounding minutes after the first blast. Moscow has been firing missiles and drones at Kyiv almost daily since launching its invasion in February 2022. But a spate of deadly attacks using dozens of ultra-fast ballistic missiles have recently challenged Ukraine's air defences.

In one such attack this week, the blast of a missile over the Kyiv skyline rocked sleeping residents even before the city's air alert sirens managed to sound. Tymur Tkachenko, head of Kyiv's military administration, confirmed on Telegram that Russia was "attacking the capital with missiles". He urged residents to "stay in a safe place". AFP heard at least five explosions early Saturday, followed by a second wave shortly after. The attacks came one day after Ukrainian drone strikes hit oil refineries in southern Russia, as Kyiv targets its foe's energy infrastructure.

## We Have Zero Trust in US: Ghalibaf Says Iran Prepared for Full-Scale Defence



Tehran: Iranian Parliament Speaker Mohammad Bagher Ghalibaf stressed on Friday (local time) that Tehran remains prepared for "full-scale defence" should the US betray the Memorandum of Understanding signed by the two countries last month. In an official Telegram post regarding his meeting with the Speaker of the Indonesian People's Consultative Assembly, Ahmad Muzani, Ghalibaf asserted that Iran has "zero trust" in the US, a sentiment he said he communicated to American Vice President JD Vance during the recent peace negotiations.

"During the negotiations, I made it clear to the Vice President of the United States that we have zero trust in you. In my view, only those prepared for war can negotiate with the U.S. We have never ceased our preparations to defend our country. The moment the Americans betray any understanding, we are prepared for a full-scale defence; we will stand firmly against them and will claim the rights of the Iranian nation," the post stated. These remarks come against the backdrop of recent comments by U.S. President Donald Trump, who stated that while Washington has agreed to continue talks with the Islamic Republic at Tehran's request, US considers the ceasefire between the two sides to be "over." "The Islamic Republic of Iran has asked us to continue 'talks.' We have agreed to do so, but the United States has stated to them, in no uncertain terms, that the ceasefire is OVER!" Trump wrote in a post on Truth Social. Trump's comments coincide with the arrival of Qatari negotiators in Iran, who are attempting to ease tensions and resume U.S.-Iran talks. According to CNN, citing a diplomat familiar with the matter, the visit was planned in coordination with the United States. The talks aim to de-escalate tensions and facilitate a potential return to negotiations between Washington and Tehran.

## Thousands Shelter in Taiwan as Typhoon Lashes Japan Islands



KEELUNG, Taiwan: More than 14,000 people in Taiwan have fled their homes, and many shops remain closed, as a typhoon pounding Japan's remote southwestern islands swept towards China on Saturday. Typhoon Bavi knocked out power to thousands in Okinawa and lashed northern Taiwan as it bore down on storm-battered China, where it is expected to make landfall early Sunday. Streets were largely deserted in Taiwan's port city of Keelung, which is expected to be one of the hardest hit areas on the island, as Bavi whipped up strong winds and dumped heavy rain.

"Everyone is afraid of the severe weather and staying indoors, but I only came out because I have orders," a breakfast shop owner surnamed Tsai told AFP. "Some people are on duty and wouldn't have anything to eat so I still need to deliver food to them," the 50-year-old said. "If the wind and rain start picking up in a bit, I'll be heading home early." After hitting Guam and the Northern Marianas on Monday as a super typhoon, Bavi was downgraded to a typhoon as it moved across the Pacific Ocean. Also Read - Trump Says 1,000 Missiles Locked an Bavi's maximum sustained wind speeds slowed to 144 kilometres (89 miles) per hour, with gusts of around 180 kilometres per hour, on Saturday, Taiwan's Central Weather Administration (CWA) said, as the storm "weakened in intensity". The CWA warned of "extremely torrential rain" across northern Taiwan and "dangerous waves" of up to 10 metres (33 feet) high along the coast as Bavi neared the island's north. More than 27,000 households are without power. "The typhoon's impact will be more significant during the daytime today," CWA forecaster Jason Cheng told AFP. "The period of greatest impact is expected around noon through the afternoon." Bavi had been on track on Friday to be the largest typhoon to hit Taiwan in more than 30 years, but since then its strong-wind radius has shrunk to 350 kilometres, Cheng said.

## శ్రీ మరిడమ్మ తల్లిని దర్శించిన వైకాపా నాయకులు యనమల కృష్ణుడు



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై – 13 : శ్రీ మరిడమ్మ వారి అమావాస్య సందర్భంగా అమ్మవారిని సోమవారం తుని నియోజకవర్గం వైయస్సార్సీపీ నాయకులు యనమల కృష్ణుడు దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద వీరికి ఆలయకమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు.అన్నవరం విచ్చేసిన ఆయన వెంట పోల్నాటి శేషగిరిరావు,అడపా సురేష్, అన్నవరం నాయకులు శెట్టిబత్తుల కుమార్ రాజా, దడాల సతీష్, ఆసిన శ్రీనివాస్, బొబ్బిలి వెంకన్నబాబు, గోపాలపట్నం నాయకులు కటకం ఈశ్వరరావు, కటకం శివ తదితరులు ఉన్నారు.

## పంచాయితీ అధికారులు ప్రేవేటు వ్యక్తులతో కుమ్మకు...



ఐ. పోలవరం జులై 13 ( జియస్ బి వార్త) : ఐ పోలవరం మండలం మండ ల. మాల మహానాడు అధ్యక్షుడు రేవు శ్రీను ఐ పోలవరం మండలం దుప్పి లంక రేవు దాటింపు విషయంలో ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులు కుమ్మక్కై నాలుగు లక్షలకు రేవు పాట నిర్వహించి అధికారులు మామూలు తీసుకుని నాయుకులు జీవులు నింపుకోవడం జరిగిందని అలాగే కొత్త పెల్లి పంచాయతీకి సంబంధించి అధికారులు కనీసం శానిటేషన్ కూడా చేయించ కుండ ప్రజలు ను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు సంబంధిత అధికారులు వెంటనే ఇల్లీగల్ గా చేసిన ప్రజల ప్రాణాలను కాపాడాలని అధికారులను ఐ. పోలవరం మాల మహానాడు కార్యదర్శి రేవు శ్రీను సోమవారం నాడు గ్రీవిన్స్ లో పిర్యాదు చేసారు

## పలుచోట్ల గడప గడపకు భారత రాజ్యాంగం



ఐ. పోలవరం జులై 14( జియస్ బి వార్త) : ముమ్మిడివరంహొ పౌర హక్కులను కాపాడే రాజ్యాంగాన్నిహొ పరి రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందనిహొ పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా కార్యవర్గం పేర్కొంది. మండలంలోనిహొ గోగుల్లంక పంచాయతీ పరిధిలోనిహొగోగు లంక మరియు భైరవ లంక గ్రామాల్లో ఆదివారం "గడప గడపకు భారత రాజ్యాంగం" అనే కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగం పై అవగాహన సదస్సు జరిగింది.హొ కమిటీ జిల్లా కన్వీనర్ కుంచె చినబాబు సారథ్యంలో గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా పెనుమాల సుధీర్ మాట్లాడుతూహొ ఎస్సీ, ఎస్టీ, బీసీహొ మైనార్టీలు మరియు మహిళలు తమ హక్కులను తెలుసుకుని రాజ్యాధికార కాంక్ష దిశగా అడుగులు వేయాలని సూచించారు. దళిత, బహుజనులపై నిత్యం జరిగే దాడులను తిప్పి కోటాలంటే ఆయా వర్గాలు చదువుకోవాలని,తద్వారా రాజ్యాధికారం చేజిక్కించుకునేందుకు ఐక్యం కావాలన్నారు.ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు విద్యావంతులైనపుడే ఈ మార్పు సాకరమౌతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముందు ఆయా గ్రామాలలోని గ్రామ పెద్దల సమక్షంలో అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాలను పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోహొ తాటిపాక దుర్గ బాబు, పాము అర్జునరావు లతో పాటు గ్రామానికి చెందినహొ ఇతకోట శ్రీను, ఇసుకపట్ల అచ్చిబాబు, తిరుకోటి మురళీ, ములపర్తి చిన అప్పారావు లతో పాటుహొయువకులు పాల్గొన్నారు.

## గుమ్మడి లదొడ్డిమెయిన్ రోడ్డు మీద ప్రజాభిప్రాయ సేకరణ

గోకవరం జూలై 13 జి ఎస్ బి వార్త : మంగళవారంఉదయం 10 గంటల నుండి గుమ్మళ్ళదొడ్డిలో అస్సాగో కంపెనీ లో ఉత్పత్తి సామర్థ్యాన్ని 2లక్షల నుండి 3 లక్షలకు పెంపు అంశంపై గు మ్మ ళ్ల దొడ్డి మెయిన్ రోడ్డు సంబంధిత అధికారులు లు ప్రజాభిప్రాయ సేకరణను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉన్నత స్థాయి అధికారులు వచే అవకాశం ఉంది.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్షేమం కోరుతూ"సత్యదేవునికి ప్రత్యేక పూజలు"

అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై – 13 : జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముంబాయి ఆసుపత్రి నందు విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని, ఆయన క్షేమం కోరుతూ సోమవారం దేవస్థానం పాలకమండలి సభ్యులు గెద్దం అప్పారావు (బుజ్జి) సత్యదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయంలో పవన్ కళ్యాణ్ గోత్ర,నామాలతో పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా పాల్గొనాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు. సోమవారం మాసశివరాత్రి, ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పవన్ కళ్యాణ్ క్షేమం కోరుతూ పరమేశ్వరునికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గెద్దం బుజ్జి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే మా నాయకుడు పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రానికి తిరిగి వచ్చి మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొనాలని ఆ భగవంతుడిని వేడుకున్నానన్నారు. కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్లు పి. వెంకట రమణ, గంటా విష్ణు, రిటైర్డ్ ఏఈఓ దామెర కృష్ణారావు, పాయకరావుపేట జనసేన నాయకులు తదితరులు ఉన్నారు.



## సత్యదేవా ఆటోయూనియన్ ఆద్వర్యంలో అన్నదానం



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై – 13 : అన్నవరంలో గల శ్రీ సత్యదేవా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం మొదటి ఘాట్ రోడ్డు వద్ద గల గ్రామదేవత శ్రీ నేరేళ్ళమ్మవారి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ప్రారంభించారు. అన్నవరం వాసులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలనుండి అధిక సంఖ్యలో జనం తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. ఆటో యూనియన్ సభ్యులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.అన్నదాన కార్యక్రమం ముగిసే వరకూ స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వరకూ, వాహనాల రాకపోకలకు ఒకే మార్గం అమలుచేసారు.

## రావులపాలెంలో దారుణ హత్య.. రాయితో తలపై దాడి చేసి యువకుడిని హతమార్చిన దుండగులు.



రావులపాలెం, జూలై 13: కోనసీమ జిల్లా రావులపాలెంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. స్థానికులకు చెందిన నల్ల సాయి (23) అనే యువకుడిని గుర్తుతెలియని దుండగులు రాయితో తలపై బలంగా దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం. సమాచారం అందుకున్న రావులపాలెం పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు గల కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో రావులపాలెం ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సివారు భూమి రైతుల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లిన మాజీ మంత్రి చిక్కాల



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : సోమవారం వేమగిరి హెలిప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మాజీ మంత్రివర్యులు చిక్కాల రామచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. సీఎం కి స్వాగతం పలికిన ఈ సందర్భంలోనే, రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను చిక్కాల రామచంద్రరావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా కాలువ చివరి ఆయకట్టు (సివారు భూముల) రైతులకు గోదావరి నీరు అందడం లేదని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు సమస్యను వివరించిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి సీఎం సివారు భూముల రైతులకు ఎదురవుతున్న ఈ సాగునీటి సమస్యపై వెంటనే దృష్టి సారించి, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని మంత్రికి సూచించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి రైతు బీమా జీవో వెంటనే విడుదల చేయాలని వినతి

జగ్గంపేట జులై 13 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లాలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కలిశారు. రైతుల పంటలకు బీమా సదుపాయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే తన వ్యక్తిగత కార్యదర్శి రాజమౌళిని పిలిచి రైతు బీమాపై జీవో జులై ఆరో తేదీన ప్రభుత్వ ఉత్తర్వు జారీ చేయడం జరిగిందని అనౌన్స్మెంట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఉత్తర్వు జారీ అయినప్పటికీ ఇప్పటివరకు బహిరంగంగా విడుదల కాలేదని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వివరించారు. వెంటనే ఉత్తర్వును విడుదల చేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రైతు బీమా జీవోను విడుదల చేశారు. రైతుల సమస్యపై తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతుల తరఫున ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధన్యవాదాలు తెలియజేశారు.

## సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు



సామర్లకోట, జూలై 13, జి ఎస్ బి వార్త : స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ కెవిఎన్ వి ప్రసాదరావు అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపీడీఓ లకు విస్తరణ శిక్షణా కేంద్రంలో 30 రోజుల పాటు జరిగే ప్రాథమిక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. పరిపాలనలో వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. సరైన ప్రణాళిక, సమష్టి పనితీరుతో ఉద్యోగం సులువుగా చేయొచ్చని అన్నారు. క్షేత్ర స్థాయిలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు విభాగం పాత్ర కీలకమన్నారు. ఆ స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపీడీఓ లు ప్రజలకు సేవలు అందించాలని ప్రిన్సిపల్ కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ జి రమణ, డిడిఓ శర్మ, ఎంపీడీఓ లు శేషుబాబు, సుశీల, డిప్యూటీ ఎంపీడీఓ లు చిన్నబ్బులు, చక్రపాణి, ఫ్యాకల్టీ సభ్యులు రవిశంకర్, నీహారిక, జగన్నాథం, వివిధ జిల్లాల నుంచి వచ్చిన డిప్యూటీ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## సామర్లకోటలో రాష్ట్ర సమాచార కమిషనర్ తనిఖీలు...



సామర్లకోట, జూలై 13, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం రాష్ట్ర సమాచార కమిషనర్ వివిస్కె చక్రవర్తి సామర్లకోట మున్సిపాలిటీలో పరిశీలించారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొలుత ఆయన సామర్లకోట మున్సిపల్ కార్యాలయాన్ని, సామర్లకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయా ల్లో సిటిజన్ చార్టర్ బోర్డు లేకపోవడం, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించక పోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం కాకినాడ పట్టణంలోని ప్రాంతీయ విద్యాశాఖ కార్యాలయం, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, సమగ్ర శిక్ష కార్యాలయాలను సమాచార కమిషనర్ తనిఖీ చేశారు. 2026 సంవత్సరానికి సంబం ధించి ఆర్టీఐ దరఖాస్తులను ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేయకపోవడం, పౌర సేవల వివరాలను తెలిపే పట్టికలు ప్రదర్శించకపోవడంపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు పరచడం సుపరి పాలనకు నిదర్శనమన్నారు. ప్రజలకు సమాచారమే శక్తిఅని, ఆ హక్కును పరిరక్షిం చడమే అధికారుల బాధ్య తనీ, నిబంధనలు ఉల్లం ఘించిన కార్యాల యాలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం మరింత బలోపేత మవుతాయన్నారు. ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి చట్టబద్ధమైన విధి అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా కార్యాలయాల్లో సమాచార ప్రకటన నిబం ధనల అమలు, ప్రజా సమాచార అధికారుల నియామకం, మొదటి అప్పీలేట్ అధికారుల వివరాల ప్రదర్శన, సమాచార హక్కు దరఖాస్తులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆయన నిశితంగా పరిశీలించారు. సమాచార హక్కు చట్టం కేవలం సమాచారం అందించే చట్టం మాత్రమే కాదని, అది ప్రజాస్వా మ్యాన్ని బలోపేతం చేసే ఒక కీలక సాధనమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సెక్షన్ 4(1)(బి) కింద ముందస్తుగానే స్వచ్ఛందంగా అందుబా టులో ఉంచితే, సమాచార హక్కు దరఖాస్తులు, అప్పీళ్ల సంఖ్య కూడా తగ్గుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, ప్రజలకు సకాలంలో సమా చారం అందించి పారదర్శకతకు పెద్దపీట వేయాలని సమాచార కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## కాకినాడ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (DM&HO) గా డాక్టర్ కె. అనిత నియామకం



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లా నూతన వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ కె. అనిత నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిపాలనా కారణాల రీత్యా సివిల్ సర్జన్ల (జనరల్ లైన్) బదిలీలు, పోస్టింగ్‌లలో భాగంగా సోమవారం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం శ్రీకాకుళంలో ఇన్చార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ గా పనిచేస్తున్న ఆమెను కాకినాడకు బదిలీ చేశారు. వైద్య రంగంలో డాక్టర్ అనితకు సుదీర్ఘ అనుభవం ఉంది. 1998 – 1999 వరకూ ఏలేశ్వరంలో మెడికల్ ఆఫీసర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు.

– 1999 – 2002: పిఠాపురంలో మెడికల్ ఆఫీసర్‌గా సేవలు అందించారు.

– 2002 – 2004: కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (GGH) లో పనిచేశారు.

– 2004 – 2010: తిరిగి పిఠాపురం మెడికల్ ఆఫీసర్‌గా బదిలీపై వెళ్లారు.

– 2010: కొంతకాలం పాటు రావికంపాడు పీహెచ్‌సీ (గ్రాంజ) లో పనిచేశారు.

– 2010 – 2013: మరోసారి పిఠాపురంలోనే విధులు నిర్వహించారు.

– 2013 – 2014: డిప్యూటీ సివిల్ సర్జన్ (DCH) గా పదోన్నతి పొంది పి.గన్నవరం బదిలీ అయ్యారు.

– 2014 – 2017: కాకినాడ ఐవీడనూ కార్యాలయంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (DIO) గా సేవలందించారు.

– 2017 – 2021: పెదపూడి పీహెచ్‌సీలో సూపరింటెండెంట్‌గా పనిచేశారు.

– 2021 – 2025: కాకినాడ జీజీహెచ్ (GGH) లో డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్.ఎమ్.ఓ (DCS RMO) గా బాధ్యతలు నిర్వహించారు.

– 2025 జనవరి నుండి: శ్రీకాకుళం సి.ఎస్.ఆర్.ఎమ్.ఓ (CS RMO) గా బదిలీ అయి, అక్కడ ఇన్చార్జ్ DM&HOగా విధులు నిర్వహిస్తూ, ఇప్పుడు పూర్తిస్థాయి బాధ్యతలతో కాకినాడ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా రానున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 150 అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మొత్తం 150 అర్జీలు స్వీకరించారు. ప్రజలు వినతిపత్రాలను సంబంధిత శాఖల అధికారులకు అందజేయగా, వాటిని సకాలంలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా 1100 టోల్ ఫ్రీ నంబర్, 'మీకోసం' పోర్టల్, అలాగే గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా కూడా అర్జీలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శాఖల వారీగా అందిన అర్జీల్లో రెవెన్యూ (రెవెన్యూ క్లినిక్)కు 61, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు 35, హోం శాఖకు 19, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యశాఖకు 7, ఇంధన శాఖకు 4 అర్జీలు అందాయి. అలాగే జలవనరులు, పురపాలక ఊ పట్టణాభివృద్ధి, వ్యవసాయ ఊ సహకార, వైద్య ఊ ఆరోగ్య, మహిళా ఊ శిశు సంక్షేమ, నైపుణ్యాభివృద్ధి ఊ శిక్షణ, పాఠశాల విద్య, స్వర్ణ గ్రామం––స్వర్ణ వార్డు (SGSW), గృహనిర్మాణం తదితర శాఖలకు కూడా అర్జీలు అందాయి. రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించిన అర్జీలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆర్.ఎం.ఎం. ప్రేమ్ కుమార్, పి. భాగ్యలక్ష్మి స్వీకరించి సంబంధిత అధికారులకు పంపించారు.



## ముక్కామల--ఈదరపల్లి ప్రధాన పంట కాలువ రివిట్మెంట్ వాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-- జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్**



అమలాపురం, జూలై 13, (జివిస్ బి వార్త) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముక్కామల నుంచి ఈదరపల్లి వరకు జాతీయ రహదారి--216ఈకు ఆనుకుని ఉన్న ప్రధాన పంట కాలువ రివిట్మెంట్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సిరిపల్లి వద్ద జిల్లా కలెక్టర్ జాతీయ రహదారి--216ఈ అధికారులతో కలిసి రివిట్మెంట్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముక్కామల--ఈదరపల్లి ప్రధాన పంట కాలువపై ఆధారపడి పెద్ద ఎత్తున రైతులు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న కాలువ గట్టు కోతకు గురవుతున్న నేపథ్యంలో రివిట్మెంట్ వాల్ నిర్మాణం చేపట్టడం వల్ల కాలువకు రక్షణ కల్పించడంతో పాటు రైతుల ప్రయోజనాలు కూడా పరిరక్షించబడతాయని పేర్కొన్నారు. ప్రధాన కాలువ వెంట రివిట్మెంట్ వాల్ ఏర్పాటు చేయడం ద్వారా జాతీయ రహదారి భద్రత మరింత మెరుగుపడటంతో పాటు వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఉంటుందని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే డీఈలు, కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "ప్రపంచ జనాభా దినోత్సవ ప్రచార కార్యక్రమం"

**(జూలై 11 నుండి జూలై 18, 2026 వరకు) గోడపత్రిక లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



కాకినాడ, జూలై 13,(జివిస్ బి వార్త) : కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరీంధిర ప్రసాద్ గారి చేతుల మీదుగా "ప్రపంచ జనాభా దినోత్సవ ప్రచార కార్యక్రమం" (జూలై 11 నుండి జూలై 18, 2026 వరకు) గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2026 సంవత్సరపు థీమ్ "పిల్లల మధ్య సరైన విరామం పాటిద్దాం – ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయ విరామాన్ని ప్రోత్సహించడం, మాతా–శిశు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం, కుటుంబ నియంత్రణ సేవల వినియోగాన్ని పెంచడంతో పాటు.. ఆధునిక గర్భనిరోధక పద్ధతుల అవసరం ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై, యుక్త వయస్సు గర్భధారణలు అధికంగా నమోదవుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లల జననాల మధ్య సరైన విరామం పాటించడం వల్ల తల్లి,శిశువు ఆరోగ్యంతో పాటు కుటుంబ ఆర్థిక స్థిరత్వం, పిల్లల పోషణ,విద్య మెరుగుపడతాయని ఆయన వివరించారు. ఐక్యరాజ్యసమితి తాజా అంచనాల ప్రకారం భారతదేశ జనాభా 147 కోట్లకు పైగా చేరి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలిచిందని,ఇది 2047 నాటికి సుమారు 165 కోట్ల కు చేరుతుందని అంచనా వేశారని తెలిపారు.అలాగే ఆంధ్రప్రదేశ్ అంచనా జనాభా 5.37 కోట్లు (2047 నాటికి 5.41 కోట్లు) కాగా, కాకినాడ జిల్లా అంచనా జనాభా 20.92 లక్షలుగా ఉందని, ప్రస్తుత వార్షిక వృద్ధి రేటు (0.5%) ఆధారంగా 2047 నాటికి జిల్లా జనాభా 23.5 లక్షలకు చేరుకుంటుందని వివరించారు.ప్రస్తుతం మొత్తం సంతానోత్పత్తి రేటు దేశంలో 1.91 గా ఉండగా,ఆంధ్రప్రదేశ్ మరియు కాకినాడ జిల్లాలో 1.50 గా ఉందన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్ హెచ్ ఎస్–6) ప్రకారం రాష్ట్రం ప్రత్యామ్నాయ స్థాయి (2.1) కంటే తక్కువ టీఎఫ్ఆర్ కలిగి ఉండటం జనాభా స్థిరీకరణలో సాధించిన పురోగతిని ప్రతిబింబిస్తుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పాత కుటుంబ నియంత్రణ భావనకు బదులుగా "జనాభా సంరక్షణ మరియు నిర్వహణ" అనే వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టి భవిష్యత్తులో జనాభా సమతుల్యతను పరిరక్షించేందుకు చర్యలు చేపడుతోందని కలెక్టర్ వెల్లడించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ఆరోగ్యవంతమైన కాకినాడ జిల్లా నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎం.ఎన్.హరీంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె.నరసింహ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్,డి.సి. హెచ్.యస్. డా.కె.మహేశ్వరరావు, డి.ఎల్.ఎ.టి.ఒ.డా.చలమయ్య,జెడ్పీ సీఈఓ లక్ష్మణ రావు,హెచ్.ఇ.ఇ.ఒ. కె.సూర్యచంద్రరావు, డిప్యూటీ డెమో కె.కృష్ణ ప్రసాద్, డిప్యూటీ ఎస్.ఓ. స్వరూప్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## భక్త జనంతో పోటెత్తిన శివాలయాలు

కాకినాడ జూలై 13,(జివిస్ బి వార్త) ఆరుద్ర నక్షత్రం సోమవారం మాస శివరాత్రి పర్వదినం కావడంతో నగరంలోని శివాలయాలు అన్ని భక్తజనంతో పోటెత్తాయి, ఇటువంటి పర్వదినం రోజున ఆ మహా శివునికి అభిషేకం చేస్తే మంచిదని బ్రాహ్మలు చెప్పడంతో శివాలయాలకు పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ గాంధీనగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ఈవో బాదం శ్రీనివాస చంద్రమూర్తి మాట్లాడుతూ ఈరోజు మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్రం కలిసి రావడంతో జనం తెల్లవారుజాము నుంచే పెద్ద ఎత్తున తరలివచ్చారని వచ్చిన భక్తులకు ఏ విధమైన ఆ సౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## సామర్లకోట మున్సిపాలిటీ, కాకినాడ పట్టణంలోని వివిధ ప్రభుత్వకార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ

**రాష్ట్ర సమాచార కమిషనర్ వి.ఎస్.కె. చక్రవర్తి..**



కాకినాడ, (జివిస్ బి వార్త ) : సోమవారం కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర సమాచార కమిషనర్ వి.ఎస్.కె. చక్రవర్తి జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొలుత కమీషనర్ సామర్లకోట మున్సిపల్ కార్యాలయాన్ని, సామ ర్లకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిటిజన్ చార్టర్ బోర్డు లేకపోవడం,రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించక పోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం కాకినాడ పట్టణం లోని ప్రాంతీయ విద్యాశాఖ కార్యాలయం,జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం,సమగ్ర శిక్ష కార్యాలయాలను సమాచార కమిషనర్ తనిఖీ చేశారు. 2026 సంవత్సరానికి సంబం ధించి ఆర్టీఐ దరఖాస్తులను ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేయకపోవడం,పౌర సేవల వివరాలను తెలిపే పట్టికలు ప్రదర్శించకపోవడంపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తర్వాత కాకినాడ ప్రజా రవాణా అధికారి కార్యాలయానికి చేరుకుని, డీపీటీఓ,డీఎం కార్యాలయాలను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత ఆర్ అండ్ బి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ వి.ఎస్.కె.చక్రవర్తి మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టంసమర్థవంతమైన అమలు సుపరిపాలనకు నిదర్శనమన్నారు.ప్రజలకు సమాచారమే శక్తి,ఆ హక్కు ను పరిరక్షించడమే అధికారుల బాధ్యత అని. నిబంధనలు ఉల్లంఘించిన కార్యాలయాలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత,జవాబుదారీ తనం మరింత బలోపేత మవుతాయన్నారు.ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి చట్టబద్ధమైన విధి అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా కార్యాలయాల్లో సమాచార ప్రకటన నిబం ధనల అమలు, ప్రజాసమాచార అధికారుల నియామకం,మొదటి అప్పీలేట్ అధికారులవివరాల ప్రదర్శన,సమాచార హక్కు దరఖాస్తులు,రికార్డుల నిర్వహణ తదితరఅంశాలను నిశితంగాపరిశీలించారు. సమాచార హక్కు చట్టం కేవలం సమాచారం అందించే చట్టం మాత్రమే కాదని, అది ప్రజాస్వా మ్యాన్ని బలోపేతం చేసే ఒక కీలక సాధనమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సెక్షన్ 4(1)(ఎ) కింద ముందస్తుగానే స్వచ్ఛందం గా అందుబాటు లో ఉంచితే,సమాచార హక్కు దరఖాస్తులు,అప్పీళ్ల సంఖ్య కూడా తగ్గుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, ప్రజలకు సకాలంలో సమా చారం అందించి పారదర్శకత కు పెద్దపీట వేయాలని సమాచార కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## జూలై 18 శనివారం ప్రత్యేక లోక్ అదాలత్

**- డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి**



రాజమహేంద్రవరం (జివిస్ బి వార్త) : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీ (శనివారం) తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శ్రీలక్ష్మి యార్లగడ్డ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల కోర్టుల్లో ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తారన్నారు. ఈ లోక్ అదాలత్‌లో నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం--1881 (ఎన్.ఐ. చట్టం) పరిధిలో రాజీకి వీలున్న కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరిస్తారని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంబంధిత కోర్టులకు హాజరై తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని కాకినాడ నూకాలమ్మ ఆలయంలో 'కుడా' చైర్‌పర్సన్ తలాటం సత్య ప్రత్యేక పూజలు

కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కుడి భుజానికి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకుని యథావిధిగా ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షిస్తూ కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్ తలాటం సత్య ఆధ్వర్యంలో స్థానిక టూ టౌన్ గ్రామదేవత నూకాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ పరివార్ సారథ్యంలో లలిత సహస్రనామ అర్చన, హనుమాన్ చాలీసా పారాయణం, విష్ణు నామార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని ప్రజలకు సేవలు అందించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీరమహిళలు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శాస్త్రోక్తంగా పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో నూకాలమ్మ ఆలయ చైర్మన్ తలాటం నాని, అట్ల సత్యనారాయణ, బడే వెంకట కృష్ణ, వాడ్రేవు లోవరాజు, చొడిశెట్టి శ్రీమన్నారాయణ, చీకట్ల శ్రీనివాస్‌తో పాటు కాకినాడకు చెందిన జనసేన పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 100 పడకల ఆసుపత్రి మంజూరు కు సీఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే

సామర్లకోట, జూలై 13, జి ఎస్ బి వార్త : పెద్దాపురం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పెద్దాపురంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు కోసం పరిపాలనా ఆమోదం మంజూరు చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. ధవళేశ్వరంలో సోమవారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన చినరాజప్ప, నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం ద్వారా పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, పెద్దాపురం ఆసుపత్రి ప్రతిపాదనపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ భేటీతో పెద్దాపురం నియోజకవర్గంలో వైద్య రంగ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## 13 మందికి రూ.6 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- ఇంటింటికి వెళ్లి చెక్కులు అందించిన రూరల్ టీడీపీ ఇంచార్జి "పిల్లి" దంపతులు**




కరప :(జివిస్ బి వార్త) : ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు తెలిపారు. కాకినాడ రూరల్ నియోజక వర్గం కరప మండలం లో కరప, కొంగోడు, విజయరాయుడుపాలెం, ఉప్పలంక, నడకుదురు, వేళంగి, సిరిపురం, కోరిపల్లి, పెద్దాపురప్పాడు, వేములవాడ తదితర గ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి స్థానిక టీడీపీ నాయకులతో కలిసి 13 మంది లబ్ధిదారులకు సుమారు రూ.6 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పిల్లి దంపతులు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, వైద్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా కూటమి ప్రభుత్వం ప్రజలకు అత్యవసర వైద్య సహాయం వేగంగా అందేలా నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను బాధితులు నేరుగా తమ వద్దకు తీసుకొచ్చినా, స్థానిక ప్రజాప్రతినిధులు లేదా టీడీపీ నాయకుల ద్వారా అందజేసినా వాటిని వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సాధ్యమైనంత త్వరగా చెక్కులు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైద్య చికిత్స అవసరమైన వారు ప్రభుత్వం కల్పిస్తున్న లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని పూర్తి స్థాయిలో వైద్యం పొందాలని కోరారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరేలా నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 6000 మంది విద్యార్థుల సంతకాలతో సీఎం చంద్రబాబు కు శ్యామ్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ జి శ్యామ్



కాకినాడ, (జివిస్ బి వార్త ) : ఉభయగోదావరి జిల్లాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజశేఖర్, శ్యామ్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ జి శ్యామ్ సీఎం నీ కలిసి రాబోయే పోలీస్ నియామక నోటిఫికేషన్ లో పదివేలకు పైగా పోలీస్ యూనిఫామ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ 6000 మంది విద్యార్థుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకి అందజేశారు..

## జిజిహెచ్ టిబి బ్లాక్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ కు సిపిఎం వినతి**



కాకినాడ సిటీ జూలై 13 జి ఎస్ బి వార్త : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి టిబి బ్లాక్ వద్ద వార్ఫ్ రోడ్ లో స్పీడు బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరీంధర ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ జిజిహెచ్ మెయిన్ ప్రాంగణం నుండి టిబి బ్లాక్ కు నిరంతరం రోగులు, వారి అటెండెంట్ లు, వైద్యులు, ఇతర సిబ్బంది, డైట్ సెక్షన్ మరియు శానిటేషన్ తదితర వర్కర్స్ రాకపోకలు సాగిస్తూ ఉంటారని తెలిపారు. వార్ఫ్ రోడ్ లో భారీ వాహనాలు అత్యంత వేగంగా వెళుతున్న సమయంలో టిబి బ్లాక్ కు వెళ్ళేవారు చాలా ఇబ్బందులు పడుతూ, ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో టిబి బ్లాక్ వద్ద స్పీడ్ (బ్రేకర్స్), మరియు వాహనాలు నెమ్మదిగా వెళ్ళే విధంగా సూచనల బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఒక ఫ్లై ఓవర్ నిర్మిస్తామని తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో పలివెల వీరబాబు తో పాటు మేడిశెట్టి వెంకటరమణ ఉన్నారు.

**CHANGE OF NAME**

"I GUNIPE SOBHAN BABU (NEW NAME )maiden Name GUNIPE SOBHANA BABU(old name), D. NO. 4-176,DIVAN THOTA, PENUGUDURU (V), KARAPA (M), KAKINADA DISTRICT -533016,AP."Now changed my name from GUNIPE SOBHANA BABU (old) to GUNIPE SOBHAN BABU (new name ). Hence forth to I will be calld as GUNIPE SOBHAN BABU (new name )for all purpose.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.